https://siddipettimes.com

# సిద్దిపేట టైమ్స్

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 | సంచిక -52 | తెలంగాణ | గురువారం | తేదీ: 10.07.2025 | ఎడిటర్ : మదూరి శ్రీరామ్ | పేజీలు 8 | వెల రూ.3



సార్వత్రిక సమ్మె విజయవంతం

వివరాలు పేజీల్లో..



## బ్రిడ్జి కూలి 13 మంది మృతి

- గుజరాత్‌లో ఒక్కసారిగా నదిలో పడిపోయిన వాహనాలు

వడోదర : గుజరాత్‌లోని వడోదర జిల్లా పాద్రా పట్టణం సమీపంలోని మహిసాగర్ నదిపై వడోదర-ఆనంద్ జిల్లాలను కలుపుతూ నిర్మించిన గంభీర బ్రిడ్జ్‌లో రెండు పియర్ల మధ్య 10-15 మీటర్ల మేర స్లాబు బుధవారం పూర్తిగా కూలిపోయింది. వాహనాలు నదిలోపడి 13 మంది మృతిచెందారు. 2లో..

### రాజస్థాన్ లో కుప్పకూలిన ఐఏఎఫ్ జాగ్వార్ జెట్..

## ఇద్దరు పైలట్ల మృతి

చురు : రాజస్థాన్ లోని చురు జిల్లాలో భానుడా గ్రామ సమీపంలో భారతవైమానిక దళానికి చెందిన జాగ్వార్ పైలెట్ జెట్ కూలి, ఇద్దరు పైలెట్లు మరణించారు. ఐదు నెలల్లో జాగ్వార్ యుద్ధ విమానాలు కూలిన మూడో సంఘటన ఇది. విమానం పంటపొలాల్లో కూలిపోవడంతో ధ్వంసమైంది. 2లో..





## ప్రధాని మోదీకి నమీబియా అత్యున్నత పౌర పురస్కారం

నమీబియా : నమీబియా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్' పురస్కారాన్ని నమీబియా అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా బుధవారం ప్రధాని మోదీకి అందజేశారు. 2లో..

# కేసీఆర్, జగన్ వల్లే తెలంగాణకు తీవ్ర నష్టం



### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫైర్

- కృష్ణా జలాల అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్
- తెలంగాణ రైతులకు కేసీఆర్ మరణ శాసనం రాశారని ఆరోపణ
- దీనిపై ఎర్రవల్లి ఫామ్‌హౌస్ మాక్ అసెంబ్లీకి సిద్ధమని సవాల్

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్ ప్రతినిధి, జూలై 09 :

ఉమ్మడి రాష్ట్ర పాలకులు చేసిన అన్యాయం కంటే.. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ కృష్ణా జలాల్లో తెలంగాణకు తీరని ద్రోహం చేసి మరణశాసనం రాశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. వైఎస్ జగన్‌తో కేసీఆర్‌కు ఉన్న అనుబంధం రాష్ట్రానికి తీరని నష్టం చేసిందని ఆరోపించారు. భారత రాష్ట్ర సమితి పాలనలో జరిగిన తప్పుల్ని తమ ప్రభుత్వం సరిదిద్దుతోంటే ప్రధాన ప్రతిపక్షం ఎదురుదాడి చేస్తోందని ఆక్షేపించారు. గోదావరి, కృష్ణా జలాలపై చర్చించేందుకు సిద్ధమని... కేసీఆర్ ఏ తేదీ చెబితే అప్పుడు అసెంబ్లీ సమావేశాలు పెడదామని సవాల్ విసిరారు. లేదంటే ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో మాక్ అసెంబ్లీ పెట్టడానికైనా తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. కేసీఆర్ కోరితే తాను కూడా ఫాంహౌస్‌కు వెళ్తానని స్పష్టం చేశారు. ప్రజాభవన్‌లో బుధవారం నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కాళేశ్వరంపై వాస్తవాల నివేదికను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు. 2లో..



## కాటేసిన కల్తీకల్లు.. ఐదుగురు మృతి

- నిమ్స్, ఇతర ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న మరికొంత మంది బాధితులు
- 17 మంది పరిస్థితి విషమమం.. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఘటన 2లో..
- బాధితులను పరామర్శించిన మంత్రి జూపల్లి

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్ ప్రతినిధి, జూలై 09 :

రాష్ట్ర రాజధాని హైదరాబా ద్ నగర నడిబొడ్డున అత్యంత జనసాంద్రత కలిగిన కూ కట్‌పల్లి ప్రాంతంలో కల్తీ కల్లు కలకలం రేపుతోంది. క ల్తీ కల్లు సేవించి ఐదుగురు మృతి చెందారు. కల్తీకల్లు సే వించి చికిత్స పొందుతున్న కూకట్‌పల్లి హెచ్‌ఎంటి హి ల్స్ సాయిచరణ్ కాలనీ,ఎల్లమ్మబండ, ఆల్విన్‌కాలనీ శంశీగూడా ప్రాంతాలకు చెందిన చాకలి బొజ్జయ్య (55), సీతారాం (47), నారాయణమ్మ (65) స్వరూప (61), మౌనిక (25) లు మృతి చెందారు. కాగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. పరిస్థితి విషమంగా ఉన్న వారికి మెరుగైన వైద్యం కోసం నిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కల్తీ కల్లు సేవించిన మృతి చెందిన సీతారాం(47) భార్య అనిత కెపిహెచ్‌బి పోలీసుస్టేషన్ ఫిర్యాదు చేసింది.

## విజయ్ దేవరకొండపై ఎస్టీ కమిషన్ ఆగ్రహం



సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్ ప్రతినిధి, జూలై 09

సినీ నటుడు విజయ్ దేవరకొండపై జాతీయ ఎస్టీ కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. గిరిజనులను పాకిస్థాన్ ఉగ్రవాదులతో పోల్చిన విజయ్ దేవరకొండపై నామమాత్రంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి చేతులు దులుపుకున్నారని గిరిజన సంఘాల నాయకులు బుధవారం ఢిల్లీలో ఎస్టీ కమిషన్‌కు తెలిపారు. 2లో..

## అమెరికా వీసా చార్జీల పెంపు




వాషింగ్టన్: వచ్చే ఏడాది నుంచి అమెరికా వీసా పొందాలని భావించే భారతీయులకు మరింత ఆర్థికభారం నెత్తిన పడనుంది. 250 డాలర్లు అంటూ దాదాపు రూ.21,000లను సెక్యూరిటీ డిపాజిట్ రూపంలో అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. విద్యార్థి(ఎఫ్/ఎం) వీసాలతోపాటు పర్యాటక(బీ–1), ఉద్యోగ(హెచ్–1బీ), బిజినెస్(బీ–2), ఎక్స్ఛేంజ్(జే) వీసాల కోసం దరఖాస్తుచేసుకునే విదేశీయులు తప్పనిసరిగా ఈ సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సిందేనని ట్రంప్ సర్కార్ ప్రకటించింది. 2లో..

## యాపిల్ సీవోవోగా భారతీయ మూలాలున్న సబిహ్ ఖాన్!



లక్నో : ప్రపంచ దిగ్గజ టెక్ సంస్థ యాపిల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా సబీ ఖాన్ నియమితులయ్యారు. ఆయన ఈ నెలాఖరులో ఈ పదవిని స్వీకరిస్తారు. జెఫ్ విలియమ్స్ స్థానంలో బాధ్యతలు స్వీకరిస్తారు. సబిఖాన్ భారత సంతతి వ్యక్తి. సబీ ఖాన్ 1966లో ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్‌లో జన్మించారు. ఆయన ఐదో తరగతిలో ఉన్నప్పుడు ఆయన కుటుంబం సింగపూర్‌కు వలస వెళ్లింది, ఆ తర్వాత వారు యునైటెడ్ స్టేట్స్‌లో స్థిరపడ్డారు. 2లో..




### 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు

## ఎన్ఎంసి గ్రీన్‌సిగ్నల్

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్ ప్రతినిధి, జూలై 09 :

తెలంగాణలోని 34 ప్రభుత్వ మె డికల్ కాలేజీలకు నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) గ్రీన్ సి గ్నల్ ఇచ్చింది. ఒక్క కాలేజీకి కూడా జరిమానా విధించలే దు. అ లాగే ఫ్యాకల్టీ కొరతను అధిగమించేందుకు తీసు కుంటున్న చర్యలను కూడా ఎన్ఎంసీ ప్రశంసించింది. ఫ్యాకల్టీ కొరతను అధిగమించేందుకు టీచింగ్ ఫాకల్టీకి పెద్ద సంఖ్యలో ప్రభుత్వం ఇటీవ ల పదోన్నతులు ఇచ్చిన సంగతి తెలిసిందే. 44 మంది సీనియర్ ప్రొఫెసర్లకు, అదనపు మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లుగా పదోన్నతి కల్పించింది. వీరందరికీ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రిన్సిపాల్స్‌గా, టీచింగ్ హాస్పిటళ్లకు సూపరింటెండెంట్లుగా నియమించింది. అసోసియేట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న 278 మందికి, ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పించింది. ఈ పదోన్నతులతో అన్ని కాలేజీల్లో ప్రొఫెసర్ల కొరత, శాఖాపరమైన హెచ్ఓడిల సమస్య తీరనుంది. అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తు న్న సుమారు 231 మందిని అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు ఇచ్చేందుకు ఆరోగ్యశాఖ చర్యలు ప్రారం భించింది. కాగా అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్, అడిషనల్ డీఎంఈ వంటి పోస్టులను నేరుగా రిక్రూట్ చేసుకునే అవకాశం లేకపోవడంతో, 2లో..



## 'చిగాచీ' ప్రమాదంలో గల్లంతైన ఆ 8 మంది ఆచూకీ కష్టమే!

సిద్దిపేట టైమ్స్, సంగారెడ్డి ప్రతినిధి, జూలై 09 :

'సిగాచీ' ఫా ర్మా కంపెనీలో జరిగిన ఘోర ప్రమాదంలో గ ల్లంతైన 8 మంది ఆచూకీ లభించడం కష్టమేనని అధికారులు తేల్చారు. ప్రస్తుతానికి ఆ ఎనిమిది మందికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు ల భించలేదని తెలిపారు. సహాయక చర్యలు మా త్రం కొనసాగుతాయని స్పష్టం చేశారు. బాధిత కుటుంబీకులు తమ తమ స్వస్థలాలకు వెళ్లాల్సిందిగా సూచించారు. గత నెల 30వ తేదీన పాశమైలారం సిగాచీ ఫ్యాక్టరీ పేలుడు ఘటనలో ఈనెల 8వ తేదీ వరకు 44 మంది దుర్మరణం చెందిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనలో తీవ్ర గాయాలపాలైన 15 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. సంఘటన జరిగిన రోజు నుం చి మిగిలిన 8 మంది ఆచూకీ తెలియడం లేదు. పది రోజులుగా సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతు న్నాయి. శిథిలాలను తొలగించారు... మట్టిని తవ్వుతున్నారు. యంత్రాలకు మానవ అవశేషా లు ఏమైనా దొరుకుతాయేమోనని సహాయ సిబ్బంది వెతుకుతున్నారు. దొరికిన అవశేషాలతో మ్యాచ్ అయ్యేందుకు, గల్లంతైన వారి కుటుంబీకుల నుంచి 100 వరకు డిఎన్ఏ 2లో..

## 'చిగాచీ' ప్రమాదంలో గల్లంతైన ఆ 8 మంది ఆచూకీ కష్టమే!

(మొదటిపేజీ తరువాయి)

శాంపిళ్లను పంపించారు. అయినప్పటికీ గల్లంతైన వారి ఆచూకీ లభించడం లేదు. ఈ నేపథ్యంలో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆచూకీ లభించని వారి కుటుంబ సభ్యులను వారి స్వస్థలాలకు పంపించాలని నిర్ణయించారు. ఇలా కార్యాలయం వద్ద ఇన్ని రోజులుగా గల్లంతైన వారి కుటుంబీకులను ఉంచారు. సహాయక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వసతి, భోజనం తదితర సౌకర్యాలు కల్పించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు వారికి వివరించారు. చివరి వ్యక్తి ఆచూకీ లభించే వరకు సహాయక చర్యలు కొనసాగుతాయని మరోసారి అధికారులు ప్రకటించారు. గల్లంతైన వారి కుటుంబ సభ్యులను ఇంకా ఎక్కువ కాలం ఇక్కడే ఉంచడం సరికాదన్న ఉద్దేశంతో వారిని ఇళ్లకు వెళ్లిపోవాల్సిందిగా సూచించారు. బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఇలా కార్యాలయంలో బాధిత కుటుంబాలతో సమావేశమయ్యారు. వారికి పరిస్థితి మొత్తం వివరించారు. రాహుల్, శివాజీ, వెంకటేశ్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్ కుటుంబ సభ్యులతో మాట్లాడారు. తమ వారి ఆచూకీ గురించి ఈ సందర్భంగా వారు ఏకరువు పెట్టారు. తమకు ఏదో ఒక విషయం చెబితే, ఆధారం ఇస్తే... అంత్యక్రియలు చేసుకుంటామని వారు అన్నారు. సహాయక సిబ్బంది ఎంతగా శ్రమించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు లభించలేదని, డీఎన్ఏ శాంపిళ్ల ఫలితాలు రావాల్సి ఉందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వపరంగా తీసుకున్న చర్యల గురించి, ఇక్కడి పరిస్థితి గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వివరిస్తామని అన్నారు. ఇప్పటికిప్పుడు తాము అధికారికంగా 8 మంది మృతిని ప్రకటించే పరిస్థితి లేదని వివరించారు. చట్టానికి లోబడి, నిబంధనల ప్రకారం వ్యవహరించాల్సి ఉన్నదని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాల్సి ఉంటుందని తెలిపారు. బాధిత కుటుంబాలు ఈ దశలో ఇక్కడ ఉన్నా... ఉపయోగం లేదని అన్నారు. ఏదైనా సమాచారం తెలిస్తే..ఆయా కుటుంబాలకు తాము తెలియజేస్తామని అన్నారు. ఇదిలావుండగా తమ వారు మృతి చెందినట్టు ఒక సర్టిఫికెట్ అయినా ఇవ్వాలని కొందరు కోరగా, ఈ పరిస్థితిలో సాధ్యం కాదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఏదైనా పరిణామం ఉంటే, తాము తెలియజేస్తామని, మూడు నెలల తర్వాత మళ్లీ ఇక్కడకు రావాలని పేర్కొన్నారు. ఈలోగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకుని తెలియజేస్తామని అన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యంతో కూడా చర్చించేది అవకాశం ఉందని వివరించారు. అనంతరం ప్రతి కుటుంబానికి రూ.15 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. మృతుల్లో ఒక్కో కుటుంబానికి కోటి రూపాయలు ఇస్తామని ఇంతకుముందు యాజమాన్యం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే మిగిలిన 8 మంది మృతి నిర్ధారణ కానందున రూ.15 లక్షలు మాత్రం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.




## 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ఎన్ఎంసి గ్రీన్‌సిగ్నల్

(మొదటిపేజీ తరువాయి)

ప్రమోషన్ల ద్వారా ఈ పోస్టులను భర్తీ చేస్తోంది. 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను నేరుగా భర్తీ చేసేందుకు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇటీవలే నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇవిగాక సుమారు మరో 714 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ అంశాలన్నీ మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ అధికారులు ఎన్ఎంసీకి వివరించారు. దీంతో ఎన్ఎంసీ సంతృప్తి వ్యక్తం చేసింది. కొన్ని టీచింగ్ హాస్పిటళ్లలో బెడ్ల సంఖ్య తక్కువగా ఉందని ఎన్ఎంసీ అభ్యంతరం లేవనెత్తింది. ఈ నేపథ్యంలో 21 బోధనాసుపత్రుల్లో కలిపి సుమారు 6 వేలకుపైగా బెడ్లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రతి కాలేజీ పర్యవేక్షణకు మెడికల్ కాలేజీ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ)లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలు అన్ని కాలేజీల్లో పర్యటించి, కాలేజీల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. రాష్ట్రంలో 2022 నుంచి 2024 మధ్యలో ఒకేసారి 25 కాలేజీలు ఏర్పాటైన తీరును ఎన్ఎంసీకి అధికారులు వివరించారు. అన్ని కాలేజీలు, వాటి అనుబంధ టీచింగ్ హాస్పిటళ్లకు భవనాలను నిర్మిస్తున్న విషయాన్ని ఎన్ఎంసీకి రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఎన్ఎంసీ, అన్ని పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసుకుని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించింది. రానున్న నాలుగు నెలల్లో పూర్తిస్థాయిలో అన్ని సమస్యలను పరిష్కరించుకోవాలని ఎన్ఎంసీ సూచించింది. ఈ మేరకు అన్ని కాలేజీలకూ పర్మిషన్లను యథావిధిగా కొనసాగిస్తున్నట్టు స్పష్టం చేసింది. మరోవైపు ఎంబీబీఎస్ కౌన్సిలింగ్ ప్రక్రియను ప్రారంభించేందుకు కాళోజి హెల్త్ యూనివర్సిటీ సిద్ధమవుతోంది. త్వరలోనే నీట్ స్టేట్ ర్యాంకులను విడుదల చేయనున్నారు. ఆ తర్వాత, మెడికల్ కౌన్సిలింగ్ కమిటీ షెడ్యూల్ ప్రకారం కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభిస్తుంది.

## వ్యాసం : గురువే నిజమైన ప్రేరణ

ఘనమైన సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి అందించిన మన దేశంలో పురాణ కాలం నుంచే గురువులను గొప్పగా ఆదరించే సంస్కారం ఉన్నది. మహా చక్రవర్తులు సైతం తమ పిల్లలను ఆశ్రమాలకు తీసుకెళ్లి గురువులకు అప్పగించే వారు. వారు గురువులకు సేవ సపర్యలు చేస్తూ విద్యాభ్యాసం చేసేవారు. వశిష్ఠుడు, సాంధీపని, విశ్వామిత్రుడు, ద్రోణుడు, వాల్మీకి, వ్యాసుడు లాంటి గొప్ప గురువులు జన్మించిన పుణ్యభూమి మనది.

శ్రీరాముడు, శ్రీకృష్ణుడు లాంటి పురాణ రాజులు తమ గురువులను గౌరవిస్తూ తమ విజయాలకు గురువు ఆశీస్సులే కారణమని భావించే వారు. సర్వేపల్లి రాధాకృష్ణ, సీవీ రామన్, అబ్దుల్ కలాం లాంటి గొప్ప వారు గురు వృత్తికే వన్నె తెచ్చిన వారే. ఆధునిక సమాజ నిర్మాణంలో క్రియాశీలక ప్రాత పోషిస్తున్న ఉపాధ్యాయ వృత్తి, మిగతా వృత్తులకంటే భిన్నమైనది. ఎంతో పవిత్రమైనది. ఎటువంటి ఒత్తిడులు లేకుండా నిజాయితీ పని చేసే ఉద్యోగం ఇది.

ఉపాధ్యాయులు చిన్న తప్పు చేసినా అది వింతలా ప్రాచుర్యం పొందుతుంది. కారణం పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయున్ని వారు ఆదర్శంగా ప్రేరణగా తీసుకుంటారు. రేపటి పౌరులైన నేటి బాలలపై ఉపాధ్యాయుల ప్రభావం ఉంటుంది. ఉపాధ్యాయులు ఆదర్శ ప్రాయులుగా ఉండాలి. మారుతున్న నాగరిక సమాజంలో ఉపాధ్యాయ వృత్తికున్న ఆదరణ క్రమేణ తగ్గుతున్నదని చెప్పవచ్చు. విద్యార్థులను ప్రభావితం చేసే ఉపాధ్యాయుల సంఖ్య తగ్గుతున్నది. సినిమాలలో ఉపాధ్యాయులను చూపిస్తున్న తీరు దారుణం. పాఠాలు బోధించే గురువులను జోకర్లను చేస్తూ అడిస్తున్నారు. ఇటువంటి సినిమాలు విద్యార్థులపై విష ప్రభావం చూపిస్తాయి.

పూర్వం గురువు దగ్గరకు విద్యార్థి వెళ్లి విద్యాభ్యాసం చేస్తే నేడు గురువులనే ఇంటికి రప్పించుకుని విద్యను బోధించేలా చేస్తున్నారు. ఇలాంటి సందర్భంలో పిల్లలకు గురువులపై గౌరవం ఎలా కలుగుతుంది ? ఒకపుడు ఉపాధ్యాయ వృత్తిపై అభిమానంతో ఉపాధ్యాయులయ్యేవారు. ఇపుడు బతకడానికి ఉపాధి కొరకు ఈ వృత్తిలోకి ప్రవేశిస్తున్నారు.

నాణానికి బొమ్మ బొరుసులా ప్రతి రంగంలో మంచి చెడు ఉంటాయి. కావలసినదల్లా వృత్తి పట్ల గౌరవం, చేసే పని అంకిత భావంగా చేస్తూ నిరంతరం శ్రమించడానికి తపిస్తే ప్రతి వారు పిల్లలకు గొప్ప ఉపాధ్యాయులు కావచ్చు. ఏదో ఒక రోజున ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించి గురువులను సన్మానించి వారి గుణగణాలను చాటి చెప్పడం కాదు. మన జ్ఞాన జ్యోతిని నిరంతరం గౌరవించినప్పుడే ఆ గురువులకు నిజమైన కృతజ్ఞత. చిరు సత్కారాలు, సన్మానాలు శ్రమించడానికి ప్రేరణను మాత్రమే ఇవ్వగలవు. సంతృప్తికర విజయాన్ని ఇవ్వగలిగేది మాత్రము తన విద్యార్థులు సాధించిన అద్వితీయ లక్ష్యాలు.

@@@@@@



- దుర్గమ్ భైతి
రాముని‌పట్ల,సిద్దిపేట జిల్లా
సెల్ .9959007914

# కేసీఆర్, జగన్ వల్లే తెలంగాణకు తీవ్ర నష్టం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫైర్

**కృష్ణా జలాల అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్**
**తెలంగాణ రైతులకు కేసీఆర్ మరణ శాసనం రాశారని ఆరోపణ**
**దీనిపై ఎర్రవల్లి ఫామ్‌హౌస్ మాక్ అసెంబ్లీకి సిద్ధమని సవాల్**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్ ప్రతినిధి, జూలై 09 :**

ఉమ్మడి రాష్ట్ర పాలకులు చేసిన అన్యాయం కంటే.. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ కృష్ణా జలాల్లో తెలంగాణకు తీరని ద్రోహం చేసి మరణశాసనం రాశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. వైఎస్ జగన్‌తో కేసీఆర్‌కు ఉన్న అనుబంధం రాష్ట్రానికి తీరని నష్టం చేసిందని ఆరోపించారు. భారత రాష్ట్ర సమితి పాలనలో జరిగిన తప్పుల్ని తమ ప్రభుత్వం సరిదిద్దుతోంటే ప్రధాన ప్రతిపక్షం ఎదురుదాడి చేస్తోందని ఆక్షేపించారు. గోదావరి, కృష్ణా జలాలపై చర్చించేందుకు సిద్ధమని... కేసీఆర్ ఏ తేదీ చెబితే అప్పుడు అసెంబ్లీ సమావేశాలు పెడదామని సవాల్ విసిరారు. లేదంటే ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో మాక్ అసెంబ్లీ పెట్టడానికైనా తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. కేసీఆర్ కోరితే తాను కూడా ఫాంహౌస్‌కు వెళ్తానని స్పష్టం చేశారు. ప్రజాభవన్‌లో బుధవారం నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ''కాళేశ్వరంపై వాస్తవాల నివేదికను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు. వాస్తవ పరిస్థితులను కేంద్రం ఎదుట ఉంచాం. భారత రాష్ట్ర సమితిను బతికించుకోవడానికి కేసీఆర్ నానా పాట్లు పడుతున్నారు. నీళ్ల సెంటిమెంట్‌ను రేపుతున్నారు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో చర్చిద్దామని కేసీఆర్‌కు సూచించా...సవాల్ చేయలేదు.నీళ్లు, నిధుల శాఖలను కేసీఆర్ కుటుంబమే పదేళ్లు నిర్వహించింది. సాగునీటిశాఖకు కేసీఆర్, హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహించారు. ఒకాయన ప్రెస్‌క్లబ్‌కి వెళ్లి చర్చకు రమ్మంటూ సవాల్ చేశారు. ఆయన పేరు చెప్పడం నా స్థాయికి తగదు. నన్ను పబ్బులకు, క్లబ్బులకు పిలవద్దు. వీటికి వ్యక్తిగతంగా నేను వ్యతిరేకం కేసీఆర్ తప్పులు చేసి మాపై నెపం మోపుతున్నారు. ఆయన తీసుకున్న నిర్ణయాలు కృష్ణా పరీవాహక ప్రాంత రైతులకు తీరని నష్టం కలిగించాయి. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు తీరని నష్టం వాటిల్లింది. కృష్ణా ప్రాజెక్టులను పూర్తి చేసి ఉంటే... మనం వదిలితేనే ఆంధ్రప్రదేశ్‌కు జలాలు వెళ్లేవి. కేసీఆర్ తీరుతోనే కృష్ణా జలాల్లో ఏపీ దోపిడీ చేస్తోంది. ఈ విషయం అడుగుదామంటే.. ఆయన అసెంబ్లీకి రావడం లేదు. ఇది ప్రజాభవన్... కోట కాదు... ఎవరైనా ధర్మగంట కొడితే ప్రభుత్వం స్పందిస్తుంది... పరిష్కరిస్తుంది. భారత రాష్ట్ర సమితి హయాంలో ధర్మగంట తొలగించారు. ధర్నాచౌక్ తొలగించారు. ప్రజాభవన్‌లో సమావేశం అంటే.. హరీశ్‌కు అభ్యంతరమెందుకు? మంత్రి శ్రీధర్‌బాబుకు ఫోన్ చేసి బెదిరిస్తున్నారు.డ కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలంటూ కేసీఆర్ సంతకం చేశారు. గోదావరిలో 3,000 టీఎంసీల నీళ్లు సముద్రంలో పోతున్నాయన్నారు. బేసిన్లు లేవు, భేషజాలు లేవంటూ... గోదావరి నుంచి కృష్ణా బేసిన్, అక్కడి నుంచి పెన్నా బేసిన్‌లోని ప్రకాశం, నెల్లూరు తరలించుకోవచ్చని చెప్పారు. రాయలసీమను రత్నాల సీమ చేస్తానని నాడు కేసీఆర్ అన్నారు. జగన్‌ను హైదరాబాద్‌కు పిలిచి సూచనలు, సలహాలివ్వడంతో పాటు జీఓలు, టెండర్లు ఇచ్చేలా సహకరించారు. వారిద్దరి అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టం కలిగించింది. కృష్ణా నుంచి హైదరాబాద్‌కు తాగునీరు తెచ్చుకుంటున్నాం. హైదరాబాద్‌లో ఏపీవాసులు దాదాపు 20 శాతం మంది ఉన్నారు. ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్‌కు తాగునీటి జలాలు కేటాయించిన తర్వాత మిగిలిన జలాల్ని పరీవాహక ప్రాంతం ప్రకారం పంపకాలు చేసి ఉంటే బాగుండేది. కానీ, కేసీఆర్ అలా ప్రయత్నించలేదు. కృష్ణా, తుంగభద్ర నదీ జలాలు... ముందు తెలంగాణలో అడుగుపెడతాయి. ఇక్కడ ఆ నీళ్లను ఒడిసిపడితే... తెలంగాణ వదిలేతేనే ఏపీకి వెళ్లేవి. రాయలసీమకు వెళ్లిన నీటిని దోపిడీ చేసే అవకాశాన్ని ఏపీకి కేసీఆర్ ఇచ్చారు. జూరాల నుంచి నీళ్లు తెలంగాణకు తెచ్చుకుని ఉంటే.. ఏపీ ప్రభుత్వం నీళ్లు కొల్లగొట్టడానికి అవకాశం ఉండేది కాదు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు అంచనాలను భారత రాష్ట్ర సమితి హయాంలో బాగా పెంచేశారు. ఆ ప్రాజెక్టు నుంచి వచ్చే నీళ్లను తగ్గించారు. శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి ఏపీ నాలుగు టీఎంసీలకు బదులు 10 టీఎంసీలకు పెంచుకుని నీళ్లను తీసుకెళ్తోంది. 2 టీఎంసీల నీటిని తీసుకెళ్లే పాలమూరురంగారెడ్డిని కేసీఆర్ ఒక టీఎంసీకి తగ్గించారు. కృష్ణా నదిపై ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేదు. ఫలితంగానే మన హక్కులు కోల్పోయాం. రూ.వెయ్యి కోట్లు ఖర్చుపెడితే పూర్తయ్యే.. 3.64 లక్షల ఎకరాలకు నీరిచ్చే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పడావు పెట్టారు. జల విద్యుత్ ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. గోదావరిని కృష్ణా, పెన్నా బేసిన్‌కు తరలించాలన్న కేసీఆర్.. రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు గోదావరి జలాలు రాకుండా చేశారు. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ దగ్గరకు వెళ్తే... 11 ప్రాజెక్టులకు కేంద్రం నిధులిస్తే తెలంగాణ ఖర్చు పెట్టలేదన్నారు. ఆదాయం రాదు కాబట్టే వాటిపై కేసీఆర్ దృష్టి పెట్టలేదు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన నిర్ణయాలపై.. తొమ్మిదిన్నరేళ్ల భారత రాష్ట్రసమితి హయాంపై.. ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాలపై కూలంకషంగా చర్చిద్దాం. ప్రజలకు వివరిద్దాం. సభా నాయకుడిగా హామీ ఇస్తున్నా. ఎవరి గౌరవానికీ భంగం కలగనీయం. ఎలాంటి గందరగోళం లేకుండా సభను నిర్వహించే బాధ్యత నాది. అసెంబ్లీకి రావాలని కేసీఆర్‌కు సాదరంగా ఆహ్వానం పలుకుతున్నా. నిపుణుల్ని పిలుద్దాం. రైతుల శాశ్వత హక్కుల్ని కాపాడుదాం. కేసీఆర్ ఆరోగ్యం బాగుండాలని, ఆయన ప్రజాజీవితంలో ఉండాలని నేనంటుంటే.. మా నాయన రారని ఆయన కుమారుడు అంటున్నారు. వారి కుటుంబంలో సమస్యలుంటే మేమేం చేయాలి? అన్న, చెల్లె, బావ, బామ్మర్ది పంచాయితీ ఉంటే.. కుటుంబ, కులపెద్దలతో మాట్లాడి తేల్చుకోవాలి. తెలంగాణ హక్కులను కాపాడేందుకే కాంగ్రెస్ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చింది. భారత రాష్ట్ర సమితి ఇష్టానుసారం మాట్లాడటం సరికాదు. అవసరమైతే సూచనలు, సలహాలివ్వాలి. అహంకారంతో మాట్లాడేవారికి మా ఎమ్మెల్యే మందుల సామేలు చాలు. కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణ హక్కులను ఎవరికీ తాకట్టు పెట్టబోం. ఇక్కడి ప్రజల హక్కులకు వ్యతిరేకంగా ఎవరు నిలబడినా.. చివరకు ఆ దేవుడు నిలబడినా కొట్లాడతాం. బనకచర్లపై పర్యావరణ మంత్రిత్వశాఖ వద్ద మా అభ్యంతరాలను లేవనెత్తడంతోనే ఏపీ ప్రభుత్వ దరఖాస్తును తిప్పిపంపించారు'' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



## అమెరికా వీసా చార్జీల పెంపు

**వాషింగ్టన్:** వచ్చే ఏడాది నుంచి అమెరికా వీసా పొందాలని భావించే భారతీయులకు మరింత ఆర్థికభారం నెత్తిన పడనుంది. 250 డాలర్లు అంటూ దాదాపు రూ.21,000లను సెక్యూరిటీ డిపాజిట్ రూపంలో అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. విద్యార్థి(ఎఫ్/ఎం) వీసాలతోపాటు పర్యాటక(బీ-1), ఉద్యోగ(హెచ్-1బీ), బిజినెస్(బీ-2), ఎక్స్చేంజ్ (జే) వీసాల కోసం దరఖాస్తుచేసుకునే విదేశీయులు తప్పనిసరిగా ఈ సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సిందేనని ట్రంప్ సర్కార్ ప్రకటించింది.

## విజయ్ దేవరకొండపై ఎస్టీ కమిషన్ ఆగ్రహం

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్ ప్రతినిధి, జూలై 09 :**

సినీ నటుడు విజయ్ దేవరకొండపై జాతీయ ఎస్టీ కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. గిరిజనులను పాకిస్థాన్ ఉగ్రవాదులతో పోల్చిన విజయ్ దేవరకొండపై నామమాత్రంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి చేతులు దులుపుకున్నారని గిరిజన సంఘాల నాయకులు బుధవారం ఢిల్లీలో ఎస్టీ కమిషన్‌కు తెలిపారు. దీంతో విజయ్ దేవరకొండను అరెస్ట్ చేయకపోవడంపై కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే విజయ్ దేవరకొండను అరెస్ట్ చేయాలని ఆదేశించారు.

## యాపిల్ సీవోవోగా భారతీయ మూలాలున్న సబిహ్ ఖాన్!

**లక్నో :** ప్రపంచ దిగ్గజ టెక్ సంస్థ యాపిల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా సబీ ఖాన్ నియమితులయ్యారు. ఆయన ఈ నెలాఖరులో ఈ పదవిని స్వీకరిస్తారు. జెఫ్ విలియమ్స్ స్థానంలో బాధ్యతలు స్వీకరిస్తారు. సబీఖాన్ భారత సంతతి వ్యక్తి. సబీ ఖాన్ 1966లో ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్‌లో జన్మించారు. ఆయన ఐదో తరగతిలో ఉన్నప్పుడు ఆయన కుటుంబం సింగపూర్‌కు వలస వెళ్లింది, ఆ తర్వాత వారు యునైటెడ్ స్టేట్స్‌లో స్థిరపడ్డారు. సబీఖాన్ టఫ్ట్స్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్, మెకానికల్ ఇంజనీరింగ్‌లో డ్యూయల్ బ్యాచిలర్ డిగ్రీలు పొందారు. ఆ తర్వాత రెన్సెలాయర్ పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్ (RPI) నుంచి మెకానికల్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ సంపాదించారు. 1995లో ఆపిల్‌లో చేరే ముందు, GE ప్లాస్టిక్స్ లో అప్లికేషన్స్ డెవలప్‌మెంట్ ఇంజనీర్, కీ అకౌంట్ టెక్నికల్ లీడర్‌గా పనిచేశారు. సబీ ఖాన్ 1995లో ఆపిల్‌లో ప్రొక్యూర్‌మెంట్ గ్రూప్‌లో చేరారు. 2019 జూన్ 27న ఆయన సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఆపరేషన్స్‌గా నియమితులయ్యారు, COO జెఫ్ విలియమ్స్‌కు రిపోర్ట్ చేస్తూ, ఆపిల్ ఎగ్జిక్యూటివ్ లీడర్‌షిప్ టీమ్‌లో సభ్యుడయ్యారు. గత ఆరు సంవత్సరాలుగా ఆపిల్ గ్లోబల్ సప్లై చైన్‌ను నిర్వహిణను సబీ ఖాన్ చూస్తున్నారు. ప్లానింగ్, ప్రొక్యూర్‌మెంట్, మాన్యుఫాక్చరింగ్, లాజిస్టిక్స్, ప్రొడక్ట్ ఫుల్‌ఫిల్‌మెంట్ వంటి వాటిని పర్యవేక్షించారు. సబీ ఖాన్ ఆపిల్ లో అధునాతన మాన్యుఫాక్చరింగ్ టెక్నాలజీలను ప్రవేశపెట్టారు, యునైటెడ్ స్టేట్స్‌లో ఆపిల్ మాన్యుఫాక్చరింగ్ ఫుట్‌ప్రింట్‌ను విస్తరించారు. ఆయన నాయకత్వంలో, ఆపిల్ తన కార్బన్ ఫుట్‌ప్రింట్‌ను 60 శాతం కంటే ఎక్కువ తగ్గించింది. ఆపిల్ CEO టిమ్ సబీ కుక్ ఖాన్‌ను "బ్రిలియంట్ స్ట్రాటజిస్ట్"గా అభివర్ణించారు, ఆయన ఆపిల్ సప్లై చైన్ కీలక ఆర్కిటెక్ట్‌లలో ఒకరని పేర్కొన్నారు. ఆయన అసాధారణమైన చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అవుతారని తనకు తెలుసని టిమ్ కుక్ అభినందించారు. సబీ ఖాన్ నియామకం భారతదేశం ఆపిల్ గ్లోబల్ స్ట్రాటజీలో పెరుగుతున్న ప్రాముఖ్యతను సూచిస్తుందని ఇండస్ట్రీ వర్గాలుచెబుతున్నాయి. భారతదేశం ఆపిల్‌కు కీలక మార్కెట్, మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా మారుతోంది. సబీఖాన్ నియామకంపై కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో తాను సబీ ఖాన్ తో సమావేశమయ్యారు.

## ప్రధాని మోదీకి నమీబియా అత్యున్నత పౌర పురస్కారం

**నమీబియా :** నమీబియా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్' పురస్కారాన్ని నమీబియా అధ్యక్షురాలు నెతుంబో నందిద్వైత్వా బుధవారం ప్రధాని మోదీకి అందజేశారు. ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయ నేత ఆయనే. 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి మోదీకి ఇది 27వ అంతర్జాతీయ పురస్కారం. ఐదు దేశాల పర్యటనలో భాగంగా చివరిదైన నమీబియాలో ప్రధాని మోదీ ప్రస్తుతం పర్యటిస్తున్నారు. ప్రధాని హోదాలో ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఇక్కడ పర్యటిస్తున్న మూడో భారత ప్రధాని కూడా ఆయనే. ఈ క్రమంలోనే నమీబియా అధ్యక్షురాలితో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణ, ఇంధనం తదితర రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు ఇరుదేశాలు నాలుగు ఒప్పందాలపై సంతకం చేశాయి

## బ్రిడ్జి కూలి 13 మంది మృతి

**- గుజరాత్‌లో ఒక్కసారిగా నదిలో పడిపోయిన వాహనాలు**
**- శిథిలావస్థకు చేరిందని గతంలోనే స్థానికులు ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు!**

**వడోదర :** గుజరాత్‌లోని వడోదర జిల్లాలో నాలుగు దశాబ్దాల క్రితం నాటి భారీ వంతెన కూలిపోయింది. పాద్రా పట్టణం సమీపంలోని మహిసాగర్ నదిపై వడోదరఆనంద్ జిల్లాలను కలుపుతూ నిర్మించిన గంభీర బ్రిడ్జ్‌లో రెండు పియర్ల మధ్య 1015 మీటర్ల మేర స్లాబు పూర్తిగా కూలిపోయింది. బుధవారం ఉదయం 7:30కు ఈ ఘటన జరిగింది. ఆ సమయంలో వంతెనపై నుంచి వెళుతున్న వాహనాల్లో రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు, ఆటోరిక్షా, కారు, బైక్ సహా కనీసం 12 వాహనాలు వంతెనపై నుంచి నదిలోకి పడిపోయాయి. ఈ ఘటనలో 13మంది మృత్యువాతపడ్డారు. మృతుల్లో నాలుగేళ్లు, రెండేళ్ల వయసున్న తోబుట్టువులు ఉండటం మరింత విషాదం! నాలుగేళ్ల బాలిక మినహా మృతులంతా పురుషులే! మరో తొమ్మిది మందిని సహాయక సిబ్బంది సురక్షితంగా బయటకు తీశారు. వీరిలో ఓ మహిళ సహా ఐదుగురికి గాయాలవ్వడంతోవడోదర ఆస్పత్రికి తరలించారు. ఓ బైక్ నదిలో పడటంతో దాని మీద ప్రయాణించిన ముగ్గురు ఈదుకుంటూ సురక్షితంగా ఒడ్డుకు చేరారు. వంతెన కూలిన సమయంలో మరో రెండు వాహనాలకు తృటిలో ప్రమాదం తప్పింది. జాతీయ విపత్తు నిర్వహణ బృందం (ఎన్డీఆర్ఎఫ్) ఆధ్వర్యంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఘటన పట్ల ప్రధాని నరేంద్ర మోదీ, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు మోదీ రూ.2 లక్షల చొప్పున, భూపేంద్ర పటేల్ రూ.4 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు కేంద్రం నుంచి రూ.50 వేలు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.50 వేల చొప్పున ఇవ్వనున్నారు. వంతెన కూలిపోవడానికి గల కారణాలపై ప్రాథమిక విచారణ కోసం రోడ్లు, భవనాల విభాగానికి చెందిన అధికారులు ఘటనాస్థలికి వెంటనే వెళ్లాలని, విచారణ అనంతరం నివేదిక అందజేయాలని గుజరాత్ సీఎం ఆదేశించారు. 900 మీటర్ల పొడవు, 23 పియర్లతో కూడిన గంభీర బ్రిడ్జ్ గుజరాత్‌సౌరాష్ట్ర ప్రాంతాలను కలుపుతుంది. 1985లో దీన్ని నిర్మించారు. వంతెన నిర్వహణకు సంబంఉధించి అవసరమైనప్పుడల్లా మరమ్మతులు నిర్వహిస్తున్నామని గుజరాత్ మంత్రి రుషికేశ్ పటేల్ చెప్పారు. అయితే, వంతెన పరిస్థితిపై స్థానికులు గతంలోనే ఆందోళన వ్యక్తం చేశారని స్థానిక మీడియా పేర్కొంది. దీనిపై కథనాలు ప్రసారమైనట్లు తెలిపింది. అధికారులు పైపైన మరమ్మతులు చేసి చేతులు దులుపుకొన్నారని విమర్శించింది. వంతెన కూలిపోవడంతో వడోదరఆనంద్ జిల్లాల మధ్య రాకపోకలు స్తంభించిపోయాయి.

## రాజస్థాన్ లో కుప్పకూలిన ఐఏఎఫ్ జాగ్వార్ జెట్..ఇద్దరు పైలట్ల మృతి

**చురు :** రాజస్థాన్ లోని చురు జిల్లాలో భానుడా గ్రామ సమీపంలో భారతవైమానిక దళానికి చెందిన జాగ్వార్ ఫైటెట్ జెట్ కూలి, ఇద్దరు పైలెట్లు మరణించారు. ఐదు నెలల్లో జాగ్వార్ యుద్ధ విమానాలు కూలిన మూడో సంఘటన ఇది. విమానం పంట పొలాల్లో కూలిపోవడంతో ధ్వంసమైంది. తీవ్రంగా దెబ్బతిన్న స్థితిలో ఇద్దరు పైలెట్ల మృతదేహాలను కనుగొన్నారు. బుధవారం మధ్యాహ్నం 1:32 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. జాగ్వార్ ప్రమాదాన్ని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ధృవీకరించింది. రాజస్థాన్ లోని చురు సమీపంలో సాధారణ శిక్షణ కార్యక్రమంలో భాగంగా వెళ్తున్న ఐఏఎఫ్ జాగ్వార్ శిక్షణ విమానం ప్రమాదవశాత్తూ కుప్పకూలిందని ఇద్దరు పైలట్లు మరణించారని, పౌర ఆస్తికి ఎలాంటి నష్టం కలుగలేదని ఐఏఎఫ్ తెలిపింది. ప్రమాద కారణాలను కనుగొనేందుకు కోర్ట్ ఆఫ్ ఎంక్వయిరీకి ఆదేశించింది. ప్రమాదం వల్ల మరణించిన పైలట్ల కుటుంబాలకు అండగా నిలుస్తామని ప్రకటించింది. రాజస్థాన్ లో ఐఏఎఫ్ పలు వైమానిక స్థావరాలను నిర్వహిస్తోంది. జోధ్‌పూర్, బికనీర్ లో ప్రధాన స్థావరాలు ఉన్నాయి. పంటపొలాల్లో జాగ్వార్ ఫైటెట్ జెట్ పెద్ద శబ్దంతో కుప్ప కూలడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. వారే పరుగుపరుగున ప్రమాద స్థలానికి వచ్చి మంటలను ఆర్పేయత్నం చేశారు.ఐదు నెలల్లో కుప్పకూలిన ఐదో జాగ్వార్ జెట్ ఇది. మార్చ్ 7న అంబాలాలో టేకాఫ్ అయిన కొద్ది సేపటికే సాంకేతిక సమస్యతో జాగ్వార్ కూలిపోయింది. పైలెట్లు సురక్షితంగా బయటపడ్డారు. ఏప్రిల్ 2న గుజరాత్ లోని జామ్ నగర్ సమీపంలో జాగ్వార్ ట్విన్ సీటర్ ట్రైనర్ విమానం కూలిపోయింది. ఆ ప్రమాదంలో ఇద్దరు పైలెట్లలో ఒకరు చనిపోగా,మరొకరు ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ఏడాది ఇప్పటివరకూ ఐఏఎఫ్ ఐదు ప్రమాదాలను చూసింది. మొదట ఫిబ్రవరి 6న గ్వాలియర్ నుంచి బయలుదేరిన మీరజ్ 2000 విమానం మధ్యప్రదేశ్ శివపురి సమీపంలో కూలిపోయింది. ఇద్దరు పైలెట్లు సురక్షితంగా బయటపడ్డారు. మార్చ్ 7న అంబాలా జాగ్వార్ ప్రమాదం జరిగిన రోజునే, తూర్పు సెక్టార్ లోని బాగ్డోగ్రా ఎయిర్ బేస్ వద్ద ఏఎన్ 32 కార్గో విమానం ప్రమాదానికి గురైంది. తరచు విమాన ప్రమాదాల ఆందోళన కలిగిస్తున్నాయి.20172022 మధ్య 20 యుద్ధవిమానాలు కూలిపోయాయని, ఏడు హెలికాప్టర్లు, ఆరు శిక్షణ విమానాలు ఒక రవాణా విమానం కూలిపోయిందని గత డిసెంబర్ లో పార్లమెంటుకు ప్రభుత్వం సమర్పించిన నివేదికలో పేర్కొంది.

# కాటేసిన కల్తీకల్లు.. ఐదుగురు మృతి

**- నిమ్స్, ఇతర ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న మరికొంత మంది బాధితులు**
**- 17 మంది పరిస్థితి విషమమం**
**- హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఘటన**
**- బాధితులను పరామర్శించిన మంత్రి జూపల్లి**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్ ప్రతినిధి, జూలై 09 :**

రాష్ట్ర రాజధాని హైదరాబా ద్ నగర నడిబొడ్డున అత్యంత జనసాంద్రత కలిగిన కూ కట్ పల్లి ప్రాంతంలో కల్తీ కల్లు కలకలం రేపుతోంది. క ల్తీ కల్లు సేవించి ఐదుగురు మృతి చెందారు. కల్తీకల్లు సే వించి చికిత్స పొందుతున్న కూకట్ పల్లి హెచ్‌ఎంటి హి ల్స్ సాయి చరణ్ కాలనీ,ఎల్లమ్మబండ, ఆల్విన్‌కాలనీ శంశీగూడా ప్రాంతాలకు చెందిన చాకలి బొజ్జయ్య (55), సీతారాం (47) , నారాయణమ్మ (65) స్వరూప (61), మౌనిక (25) లు మృతి చెందారు. కాగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. పరిస్థితి విషమంగా ఉన్న వారికి మెరుగైన వైద్యం కోసం నిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కల్తీ కల్లు సేవించిన మృతి చెందిన సీతారాం(47) భార్య అనిత కెపిహెచ్‌బి పోలీసుస్టేషన్ ఫిర్యాదు చేసింది. తన భర్త మృతికి కల్తీ కల్లు కారణమని పేర్కొంటూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కెపిహెచ్‌బి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పాలమూరు జిల్లాకు చెందిన సీతారాం బతుకు దెరువు కోసం నగరానికి వచ్చి కూకట్‌పల్లి హెచ్‌ఎంటి హిల్స్‌లో నివాసముంటూ రోజు వారీ కూలీ చేస్తున్నాడు. ఈనెల 7న సాయంత్రం హెచ్‌ఎంటి హిల్స్‌లోని కల్లు కాంపౌండ్‌కు వెళ్ళి కల్లు తాగి ఇంటికి వచ్చాడు. ఆరోజు నుంచి వాంతులు, విరోచనాలు ప్రారంభం కావడంతో దుండిగల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించిందని గాంధీకి తరలించాలని అక్కడి వైద్యులు సూచన మేరకు గాంధీకి తరలించగా అప్పటికే సీతారాం మృతి చెందినట్లు అక్కడి వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లింగం తెలిపారు. అదేవిధంగా చౌదరిమెట్టు బాలరాజు భార్య స్వరూప మృతికి కల్తీకల్లు కారణమని పేర్కొంటూ అతని కుమారుడు ప్రేమానందచారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కెపిహెచ్‌బి పోలీసులు మరో కేసు నమోదు చేశారు.

**దుకాణాలు సీజ్... నిర్వాహకులపై కేసు**

కల్తీ కల్లు విక్రయించి పలువురి మరణానికి కారణమైన కూకట్‌పల్లి హెచ్‌ఎంటీ హిల్స్, శంశీగూడా, హైదర్‌నగర్ ప్రాంతాల్లోని మూడు కల్లు కంపౌండ్‌లపై ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ చర్యలు ప్రారంభించింది. మూడు కల్లు కంపౌండ్లలోని 674 లీటర్ల కల్తీ కల్లును నాశనం చేయడంతోపాటు కంపౌండ్ నిర్వాహకులైన చింతకింది నరేష్‌గౌడ్, కె. కుమార్‌గౌడ్, తీగల రమేష్‌గౌడ్ . టి. శ్రీనివాస్‌గౌడ్‌లపై కేసు నమోదు చేయడం జరిగిందని, ప్రస్తుతం వీరంతా పరారీలో ఉన్నట్లు ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ప్రణవీ పేరుతో అధికారులు ప్రకటించారు.



https://siddipettimes.com
సిద్దిపేట టైమ్స్
తెలుగు దినపత్రిక



# నాణ్యమైన గుణాత్మక విద్య అందించడానికి సంబంధిత ఎంఈఓ లకు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం లు చొరవ తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి జులై 9**

బుధవారం మెదక్ డైట్ కళాశాల లో ప్రాథమిక, ఉన్నత స్థాయి విద్యా ప్రమాణాలు మెరుగుకై సంబంధిత ఎంఈఓ లు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో ఎఫ్ ఎల్ ఎన్ మానిటరింగ్ సమావేశం, ఉపాధ్యాయుల పని సర్దుబాటు అవగాహన సదస్సు కు జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఉన్నత స్థాయిలో విద్యా ప్రమాణాలు మెరుగుపై పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని






ఉత్తమ విద్యాబోధన ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను తయారు చేయడంలో ఉపాధ్యాయులు కీలకంగా ఉంటుందన్నారు. ప్రాథమిక, ఉన్నత స్థాయిలో ఉపాధ్యాయులందరూ తరగతి గదిలో అనుసరించవలసిన నూతన బోధనా పద్ధతులను మెరుగుపరుచుకోవడానికి సూచనలు సలహాలు అందించాలన్నారు. పని సర్దుబాటు విషయంలో ప్రభుత్వ నిబంధనల ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక స్వాలంబన వైపు మహిళల అడుగులు

- **ఘనంగా ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు**
- **ఆటపాటలతో ఉర్రూతలూగించిన తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు**




**- మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి జులై 9**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల చేత.. మహిళల కొరకు నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు జిల్లా లో ఘనంగా ప్రారంభమయ్యాయి అని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. బుధవారం సమీకృత కలెక్టరేట్లో ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాల మొదటి రోజులో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు,మహిళా సంఘ సభ్యులతో కలిసి అదనపు కలెక్టర్ నగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయోత్సవ సంబరాల ఆవశ్యకత అలాగే నిర్వహణ గురించి దిశా నిర్దేశం చేశారు రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళల్ని కోటీశ్వరులుగా చేయాలన్న సంకల్పంలో భాగంగా... స్వయం సహాయక సంఘాల మహిళలను అన్ని అంశాల్లో సాధికారత పరచడానికి అలాగే స్వయం సహాయక సంఘాల



సభ్యులను కోటీశ్వరులుగా మార్చడానికి అనేక జీవనోపాధి కార్యకలాపాలను అమలు చేయాడానికి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించదన్నారు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఇందిర మహిళా శక్తి సంబరాలలో ఆటపాటలతో విస్తృత ప్రచారం నిర్వహిస్తారని చెప్పారు. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలను అందిస్తూ వివిధ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా లబ్ది పొందిన మహిళ లను ఆదర్శం గా తీసుకోని జిల్లాలోని అన్ని సంఘాల మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు ఈ ఉద్దేశ్యం తోనే జరగనున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం... 9వ తేదీన గ్రామస్థాయిలో సమావేశాలను ఏర్పరిచి.. సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు ఈ నెల 09 నుండి 11 వ తేదీ వరకు జరిగే ఈ సంబరాల్లో... మెదక్ నర్సాపూర్ నియోజకవర్గ వారీగా...వడ్డీ లేని రుణాలు, ప్రమాద భీమా, లోన్ భీమా కి సంబందించిన చెక్కుల పంపిణి, కళాజాత ద్వారా అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు ఈ సంబరాల్లో..ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా లబ్ధి పొందిన మహిళలు తమ విజయాలను తోటి మహిళలతో పంచుకోవాలని... స్వయం సహాయక సభ్యులు ఆదర్శం గా తీసుకోని ఆర్థిక స్వాలంబన వైపు అడుగులు వేయాలన్నారు ఈ కార్యక్రమం లో డిపిఎం యాదయ్య, అడల్ట్ ఎడ్యుకేషన్ జిల్లా అధికారి మురళి , ఏ పి ఎమ్ వెంకటస్వామి,. టీ.ఎం.సీ మెప్మా సునీత, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ విద్యార్థి 77వ దినోత్సవ వేడుకలు

**సిద్దిపేట ట్రైన్స్ రామాయంపేట జూలై 9**

అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ రామాయంపేట శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ 77 వ ఆవిర్భావ దినోత్సవ మరియు జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు ర్యాలీతో ఘనంగా నిర్వహించారు అనంతరం స్వామి వివేకానంద విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ" కేవలం 5 మందితో మొదలై జాతీయవాద భావాలతో విద్యార్థుల సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తూ ఈ రోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఆవిర్భవించిన "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్" 77వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. జ్ఞానం!శీలం!!ఏకత!!!...పరిషత్ ప్రత్యేక..అంటూ క్షణం క్షణం మా కణం కణం... భారతమాతకే సమర్పణం... జనంలోని జ్యోతులం....జాతికొరకు వెలుగుదాం... అంటూ దేశంలో విద్యార్థి సమస్యలే కాకుండా, విపత్తులు సంబవించినప్పుడు కూడా ముందుంటూ దేశ పునరనిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న ఏకైక విద్యార్థి సంస్థ "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్".అలాగే విద్యార్థి పరిషత్ ఆవిర్భావం రోజునే జాతీయ విద్యార్థి దినోత్సవం గా జరుపుకుంటాం. పూర్వ, ప్రస్తుత విద్యార్థి పరిషత్ సభ్యులకు జాతీయవాద విద్యార్థి కుటుంబసభ్యులకు 77వ "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్" ఆవిర్భావ దినోత్సవం మరియు "జాతీయ విద్యార్థి దినోత్సవ" శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి అర్జున్ అయోధ్య ఎస్ ఎఫ్ డి కన్వీనర్ దీక్షిత్ కన్వీనర్ ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ ఆదర్శ్ కార్యకర్తలు చందు కుమార్ ఫయాజ్ సాయి కృష్ణ అనిల్ విష్ణు పూర్వ కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# భారత్ మాతాకు జై అని గర్జించే ఏకైక విద్యార్థి సంస్థ ఏబీవీపీ

- **విద్యార్థులచే భారీ ర్యాలీ**
- **ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లెల్ల ఫణిందర్**

**సిద్దిపేట టైమ్స్ , దుబ్బాక ప్రతినిధి**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దుబ్బాక శాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం మరియు 77వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక తెలంగాణ తల్లి చౌరస్తా నుండి దుబ్బాక చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం ఏబీవీపీ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ABVP రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లెల్ల ఫణిందర్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ దేశం కోసం జాతీయ వాద యువకులను తయారుచేయడం జాతీయ పునర్నిర్మాణం ధ్యేయంగా ఏబీవీపీ ఆవిర్భవించి 77 వసంతాలు పూర్తి చేసుకొని ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఈరోజు వరల్డ్ నెంబర్వన్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ గా ఎదగడం జరిగింది . దేశంలో అన్ని కళాశాలలో విశ్వవిద్యాలయంలో విస్తరించి పేద గ్రామీణ విద్యార్థుల గొంతుకగా ఏబీవీపీ నిలుస్తుంది .నేషన్ ఫస్ట్ ఫిలాసఫీలో భాగంగా నరహంత కనెక్సలైట్లు తో పోరాడి దాదాపుగా 40 మంది కార్యకర్తలను పోగొట్టుకున్న ఏమాత్రం వెనుకడుగు వేయకుండా అమరుల





ఆశయ సాధన కోసం నేషన్ ఫస్ట్ ఫిలాసవిని విద్యార్థి యువకుల్లో నింపుతూ దేశపునిర్మాణంలో భాగస్వామ్యం చేస్తుంది ఈ దేశంలో జాతీయ జెండా కోసం ప్రాణాలర్పించినటువంటి ఏకైక విద్యార్థి సంస్థ ఏబీవీపీ. జాయిన్ ఇండియన్ ఆర్మీ ఇఫ్ నాట్ స్టూడెంట్ ఆర్మీ అనే మోటోతో నేటి యువతకు ఆర్మీలో చేరే అవకాశం కోల్పోతే విద్యార్థి సంస్థ ఆర్మీ అయినా ఏబీవీపీలో చేరి దేశ సేవలో నిమగ్నం కావాలని యువతకు పిలుపునిస్తుంది . అదేవిధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో భాగంగా నా రక్తం నా తెలంగాణ ,హరిత తెలంగాణ, రణభేరి మరియు తెలంగాణ సాధన కోసం మహాపాదయాత్ర చేపట్టి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించడం జరిగింది . ఈ విద్యార్థి దినోత్సవం సందర్భంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులకు రావాల్సిన 8500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల గురుకులాలలో పక్కాభవనాలు, విశ్వవిద్యాలయాల్లో టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, బీజేవైఎం నాయకులు కిష్టమ్మగారి రమేష్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, ఆస రాజు, ఏబీవీపీ నగర కార్యదర్శి జేశ్వంత్, సంయుక్త కార్యదర్శి అఖిల్, కుమార్, వివేక్ , రాజశేఖర్,జగదీష్, మనీష్ ,వంశి, చరణ్, పాల్గొనడం జరిగింది..



## ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరం

**సిద్దిపేట టైమ్స్,తూప్రాన్/మనోహరాబాద్:-**

ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరం లాంటిదని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు.మనోహరాబాద్ మండలం పర్కిబండ గ్రామానికి చెందిన పెగడ రాజు ప్రమాదానికి గురై చికిత్స చేయించుకోగ అయనకు మంజూరు అయిన 22వేల 500 ల సిఎంఆర్ఎఫ్ చెక్కును బాధితుడికి అందచేశారు.అనారోగ్యం కు,ప్రమాదాలకు గురైనపుడు మెరుగైన చికిత్స కు రిలీఫ్ ఫండ్ ను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బీజేపీ ఓబీసీ సభ్యులు లక్ష్మణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు



## మండలంలోనిరైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి..

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట జూలై 9**

నిజాంపేట మండల రైతులందరూ తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం రైతు వేదికలో రైతులతో సమావేశం నిర్వహించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ తో ప్రభుత్వం ప్రతి రైతుకు 12 అంకెల నెంబర్ కేటాయిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు ఈ నెంబర్ దోహదపడుతుందన్నారు. మండల వ్యాప్తంగా 6000 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోగా 5214 మంది మిగిలిపోయారని వారు కూడా భూపట్టా పాసుబుక్ ఆధార్ కార్డు జిరాక్స్ లను క్లస్టర్ల వారిగామండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు అందజేయాలన్నారు.



## బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలను ఆకస్మికంగ పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట ప్రతినిధి; జూలై 09**

సిద్ధిపేట పట్టణంలోని పాత ఇస్లామియా కాలేజీలో కొనసాగుతున్న తెలంగాణ అల్పసంఖ్యాకుల బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలను బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగ పరిశీలించారు. వంట గదిని స్టోర్ గదిని పరిశీలిస్తూ నాణ్యమైన ఆహార పదార్థాలు మాత్రమే వాడాలని కాలం చెల్లిన పదార్థాలు వాడకూడదని హెచ్చరించారు. వంట సిబ్బంది రుచికరంగా వుండాలని ఆదేశించారు. తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడుతూ... మీకు ఎలాంటి సమస్యలు ఉన్న అన్ని పరిష్కరిస్తానని మంచి వాతావరణంలో స్వేచ్ఛగా



చదువుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత కుమార్, ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..

**- సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు బాలమణి**

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట జూలై 9 ***

నిజాంపేట మండల కేంద్రంలో దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె లో భాగంగా సిఐటియు జిల్లా అధ్యక్షురాలు బాలమణి,ఆధ్వర్యంలో రోడ్డును దిగ్బంధం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె చేపట్టామన్నారు.ఈ సమ్మెకు దుకాణదారులు సంపూర్ణ బందుకు ప్రకటించడం జరిగిందని నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డులో చేర్పించాలని ఆమె డిమాండ్ చేశారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చేయాలని పెన్షన్ తో సహా సమగ్ర సామాజిక భద్రతలో అందర్నీ భాగ్య స్వాములు చేయాలని పాత పెన్షన్ పద్ధతిని పునరుద్ధరించాలన్నారు. ఎన్ పిఎస్ మరియు యుపిఎస్ ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిఐటియు పక్షానడిమాండ్ చేస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులుబండారి నర్సింలు,సురేందర్,ప్రశాంత్,జాల నర్సింలు,రవి,బిక్షపతి, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.



## బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తాహసిల్దార్ వినతి

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట జూలై 9**

నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం బిఎల్ టియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తాహసిల్దార్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వంఇచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం 30 వేలకు పెంచాలని. ఈపీఎఫ్ పెన్షన్ 15,వేలకు అమలు చేయాలని బీడీ పరిశ్రమపై కేంద్ర ప్రభుత్వం విధించిన ఆంక్షలు ఎత్తివేయాలన్నారు. విధినిర్వహణలో మృతి చెందిన కుటుంబానికి 30 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలన్నారు.



## పేదవాడి ఇంటికలను నెరవేర్చాలన్నదే కాంగ్రెస్ సంకల్పం

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

పేదవాడి ఇంటికలను నెరవేర్చాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని అందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందని కొమరవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ అన్నారు. జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని మర్రి ముచ్చల గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం మొదటి దశలోనే 22,500 కోట్లు కేటాయించడం గొప్ప విషయమని అన్నారు. పేద కుటుంబానికి రేషన్ బియ్యం, 500 కే గ్యాస్, ఉచిత విద్యుత్తు, ఆరోగ్యశ్రీ, మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేనని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య, ఎరుపుల రాజు, కిరణ్, పంజాల మల్లేశం, చింతల రమేష్ రాజ్, కిష్టంపేట సంపత్, తురాయి నవీన్ గౌడ్, పుల్లం బిక్షపతి గౌడ్, జంగని రవి, వంగ కృష్ణారెడ్డి, వంగ ప్రసాద్ రెడ్డి, మంత్రి రాజు, మంత్రి శ్రీనివాస్, వంగ సంజీవరెడ్డి, పిన్నింటి రామిరెడ్డి, మంత్రి బిక్షపతి, రంగు ఐలేని గౌడ్, దువ్వల రమేష్ గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కొమురవెల్లి మల్లన్న ఆలయ ఆధ్వర్యంలో వనమహోత్సవం

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు, కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం బుధవారం దేవాలయానికి చెందిన స్థలములో రాజీవ్ రహదారి కమాన్ ప్రక్కన ఉద్యానవనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కొమురవెల్లి తహసిల్దార్ దివ్య ముఖ్యఅతిథిగా హాజరు కాగా ఆలయ కార్యనిర్వాహణాధికారి అన్నపూర్ణ ఆధ్వర్యంలో 500 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో వర్మ, ఆలయ ఏఈవో శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ఎలక్ట్రికల్ ఏఈ భాస్కరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్, అంజిరెడ్డి, మోహన్ రెడ్డి, ఆలయ స్థానాచార్యులు మల్లయ్య, హనుమాన్ దేవాలయ పూజారి మధుసూదన్ శర్మ, వేద పండితులు ఒగ్గు పూజారులు అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.




## నూతన ఎస్ఐని కలిసిన బిఎస్పీ నాయకులు

**సిద్దిపేట టైమ్స్ - చిన్నకోడూరు**

సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎండి. సైఫ్అలీ ని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం శాలువా తో సన్మానించి, పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకతీతంగా న్యాయబద్ధంగా పనిచేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ గజ్జల తిరుపతి మౌర్య, సిద్దిపేట అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ బండారి శంకర్, అసెంబ్లీ సెక్రటరీ తాడూరి నాగరాజ్, గాలిపల్లి కనకరాజ్ మండల ఇంచార్జ్, సైదుల అరుణ్, బంటు రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.




## పోతిరెడ్డిపల్లి పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణీ

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థి పెంబర్ల రామ తిరుపతి స్కూల్ షూస్ ను బుధవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చదువుకున్న బడి తన పాత జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నాయని అన్నారు. చదువుకున్న పాఠశాలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరువలేనిదని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టింగిరికార్ కిషన్ మాట్లాడుతూ విద్యార్థులకు షూలు అందజేసిన తిరుపతి సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దొంగల అయిల్ రెడ్డి, ఈగ ఆంజనేయులు, కర్రోళ్ల విజయ్ కుమార్, రుద్రారం సంధ్యారాణి, స్వరూప, కవిత విద్యార్థుల తల్లిదండ్రులు కుమార్, చంద్రం, రాజబాబు, వినోద్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.





## జర్నలిస్టుల కష్టాలను సీయం దృష్టికి తీసుకెళ్తా

**- హెల్త్ కార్డులు, ఇంటి స్థలాల కోసం కృషి చేస్తా**
**- జగిత్యాల టీయూడబ్ల్యూజే సభలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్**

**సిద్దిపేట టైమ్స్, జగిత్యాల జూలై 09**

జర్నలిస్టుల కష్టాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి గాను టీయూడబ్ల్యూజే సంఘానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హామీ ఇచ్చారు. బుధవారం నాడు జగిత్యాల పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాలులో జరిగిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) జగిత్యాల జిల్లా తృతీయ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా వృత్తి ధర్మాన్ని నిర్వర్తించే జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా టీయూడబ్ల్యూజే కోరుతున్న జర్నలిస్టుల హెల్త్ కార్డులు, ఇంటి స్థలాలు, ఇళ్ల మంజూరీకి తాను ప్రత్యేక కృషి చేస్తానని మంత్రి భరోసా ఇచ్చారు. జర్నలిస్టులకు, ప్రభుత్వానికి మధ్య స్నేహ పూర్వక సంబంధాలుంటేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ మాట్లాడుతూ, ఏ ప్రభుత్వం నుండి కూడా ఏనాడూ జర్నలిస్టులు గొంతెమ్మ కోరికలు ఆశించలేదని, కేవలం తమ జీవితాలకు భరోసాను ఆశించినట్లు ఆయన స్పష్టం చేసారు. వృత్తిలో మానసిక ఒత్తిళ్లకు గురయ్యే జర్నలిస్టుల కోసం ఆరోగ్య పథకాన్ని ప్రవేశ పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందన్నారు. అలాగే ఏళ్ళ తరబడి ఆర్థిక కష్టాల మధ్య దుర్భర జీవితాలు కొనసాగిస్తున్న జర్నలిస్టుల ఇంటి స్థలాలు, ఇళ్ల కోరికను తీర్చాలని విరాహత్ అలీ కోరారు. ఇంకా ఈ సభలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్, మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్సీ ఎల్. రమణ, టీయుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్, మహారాష్ట్ర స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ అధ్యక్షుడు గుండారి శ్రీనివాస్, జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ వసంత,



మాజీ మున్సిపల్ చైర్మన్ జ్యోతి, టీయుడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేందర్ కుమార్, ఎలగందుల రవీందర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్ లతో పాటు దాదాపు 400 మంది జర్నలిస్టులు హాజరయ్యారు. తమ జిల్లాను పర్యటించిన విరాహత్ అలీని, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్సీ ఎల్. రమణలు సత్కరించారు.

## పరుగుతోనే జీవితం మెరుగు




**- టియుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు రంగాచారి**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట జూలై 09**

సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వచ్చే ఈ నెల 27 న నిర్వహించబోయే మూడవ ఎడిషన్ హాఫ్ మారథాన్ రన్ గోడపత్రిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో టియుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు రంగాచారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హాఫ్ మారతాన్ రన్ కు జర్నలిస్టుల సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు అందరికీ ఆరోగ్యం పంచడమే లక్ష్యంగా ముఖ్యంగా యువతలో మాదకద్రవ్యాల నిర్మూలనకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు చేస్తున్న సిద్దిపేట అసోసియేషన్ సభ్యులకు మా సహకారం ఉంటుందని అన్నారు. ఇప్పటికే హాఫ్ మారతాన్ డిజిటల్ లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు ఆసక్తి గల అభ్యర్థులు ప్రతినిత్యం వివిధ రకాల వ్యాయామాలు చేస్తున్నవారు ఈ రన్ లో పాల్గొనాలన్నారు. జర్నలిస్టులు అందరూ కూడా ఈ రన్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు సిద్దిపేట ఆఫ్ మారథాన్ రన్ సిద్దిపేట పట్టణ అందాలను ప్రపంచానికి పరిచయం చేసేదిగా ఉంటుందని అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్నటువంటి క్రీడాకారుల్లో మారతాన్ పరుగు తెలియజేయుటకు ,ప్రోత్సాహపరిచేందుకే హాఫ్ మారథాన్ రన్ నిర్వహిస్తున్నారని అన్నారు ఇది గ్రామీణ క్రీడాకారులకు గొప్ప అవకాశం అన్నారు. https://ifinish.in/running/SHM25 ఈ లింక్ ద్వారా అదరు రిజిష్టర్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు పాతర్ల వెంకటేశ్వర్లు, రఘు, సంజీవరెడ్డి, మైసారెడ్డి, రంగధాం పల్లి శ్రీనివాస్ మజ్జు ,రాజు, వెంకటేశం, రామ్ రెడ్డి, సాయి, ఇంద్ర శేఖర్, చారి, పర్సరాములు సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు రాజు, నారాయణరెడ్డి అశోక్ జీవన్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, కృష్ణారెడ్డి, చారి పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయాలి

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

స్థానిక సంస్థల ఎన్నికలలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు గులాబీ జెండా ఎగరవేయాలని ముస్త్యాల నాగేశ్వరరావు, ముస్త్యాల బాల నరసయ్య, అనంతుల మల్లేశం, ఉల్లంపల్లి కరుణాకర్ లు అన్నారు. సన్నాహక సమావేశాల్లో భాగంగా మండలం క్లస్టర్ ఇన్చార్జిలు బుధవారం కొత్తదొమ్మాట, గుర్జ కుంట, పాత దొమ్మాట గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ ఎంపీటీసీలు జడ్పిటిసిలను గెలిపించుకొని గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ ఎన్నికలలో విజయం సాధించి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి బహుమతిగా ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు బూరగోని తిరుపతి గౌడ్, యూత్ ఇన్చార్జ్ శివ గారి అంజయ్య, బి రెడ్డి ఇన్నారెడ్డి ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.



## లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

**- వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన**

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

ప్రభుత్వం తెస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అందె అశోక్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొంగరి వెంకట్ మావో, సిపిఎం మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, రాళ్ల బండి నాగరాజు, ఈరి భూమయ్య, ఇప్పకాయల శోభ, గొర్రె శ్రీనివాసులు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మండల కేంద్రంలో గాంధీ సెంటర్ నుండి వీరభద్ర కళామందిర్ వరకు సిఐటియు,ఏఐటియుసి,తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఇతర వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని, ప్రైవేటీకణ విధానాలను రద్దు చేయాలని, విద్య వైద్యము ఉపాధి ప్రభుత్వ ఆధీనంలో కొనసాగాలని, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని, 14 రకాల సరుకులను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందించాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరారు. కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, రైతులు పండించే పంటలకు మద్దతు ధర ప్రకటించాలని, రైతులకు విత్తనాలు, పురుగు మందులు పంపిణీ చేయాలని రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, విద్యుత్ ప్రైవేటీ కరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతిరెడ్డి రాజు, జంగిలి యాదగిరి, రేపాక కుమార్, కత్తుల భాస్కర్ రెడ్డి, నంగి కనకయ్య, దొండకాయల సంపత్, జక్కు కనకయ్య, చిగుళ్ల నరసయ్య, పోషమైన రాజయ్య, గూడెపు సుదర్శన్, ఎండి కరీం,



మోకు ఇంద్రం, నాగపురి కనకయ్య, పోలోజు శ్రీహరి, వలబోజు నరసింహాచారి, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, ముస్త్యాల ప్రభాకర్, రాళ్ల బండి భాస్కర్, బోయిని మల్లేశం, ఎర్రబోసు అశోక్, తుప్పర్తి రాజు, ఎండి ఎజాస్, గుండ్ర రవీందర్, ఆంజనేయులు, రాళ్ల బండి చందు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కె హేమావతి**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట ప్రతినిధి; జూలై 09**

ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ కె హేమావతి సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ సిద్దిపేట మున్సిపాలిటీ లోని వార్డ్ నెంబర్ 37 మరియు 20 వార్డులలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ స్టేటస్ ను పరిశీలించారు. ముందుగా 37 వ వార్డ్ లో పర్యటించి మార్కింగ్ చేసి బేస్మెంట్ స్థాయిలో ఉన్న పలువురి ఇండ్లను పరిశీలించారు. అలాగే ఇండ్లు మంజూరై నిర్దేశిత 400 ఫీట్ల కన్నా తక్కువ స్థలం మాత్రమే ఉన్న లబ్ధిదారులు మాక్కూడా ఇల్లు కట్టుకోవడానికి అనుమతి ఇవ్వాలని వారి స్థలాలను చూపించి జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా లబ్ధిదారు తండా ఎల్లుబాయి ఇంటి నిర్మాణానికి జిల్లా కలెక్టర్ స్వయంగా మంత్రోచ్చరణ చేసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. బెస్మెంట్ పూర్తి ఐన తర్వాత 1 లక్షా, బెస్మెంట్ వరకు పిల్లర్స్ పూర్తి చేసిన తర్వాత 1 లక్షా, స్లాబ్ పూర్తయిన తర్వాత రెండు లక్షలు మరియు ఇల్లు మొత్తం లక్ష రూపాయలు మొత్తం ఐదు లక్షలు అందించడం జరుగుతుందని ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. 400 నుండి 600 స్క్వేర్ ఫీట్స్ వరకు మాత్రమే ఇల్లు కట్టుకోవాలని ఎక్కువ కట్టుకున్న





తక్కువ కట్టుకున్న డబ్బులు రావని తెలిపారు. కానీ 400 స్క్వేర్ ఫీట్స్ వరకు చాలామందికి స్థలాలు లేవని లబ్ధిదారుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వానికి సమస్యను వివరిస్తానని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం 20వ వార్డు కుర్షిద్ నగర్ లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డిఓ సదానందం, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, 37వ వార్డ్ కౌన్సిలర్ సాకీ బాలలక్ష్మి, మున్సిపల్ అవార్డు ఆఫీసర్ సుమతి, హౌసింగ్ డిఇ శంకర్, తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థు లకు ఉచిత కళ్ల పరీక్ష శిక్షణ శిబిరం..

**- విద్యార్థుల తల్లులకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం**

**సిద్దిపేట టైమ్స్ , సిద్దిపేట అర్బన్, జూలై 9:**

సిద్దిపేట అర్బన్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థు లకు ఉచిత కంటి పరీక్షలను నిర్వహించారు. అనంతరం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లులకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి భాస్కర్ మాట్లాడుతూ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ద్వారా విద్యార్థుల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు కంటి పరీక్షల నిర్వహణ వలన విద్యార్థుల ఆరోగ్య సమస్యలు కూడా తీరుతాయని అన్నారు. ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ కలవేని శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటువంటి ఉచిత శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి విద్యార్థుల చదువులకు దోహదపడటం ఆనందంగా ఉందని అన్నారు. విద్యార్థుల తల్లులకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ అందించి ఆర్థిక అభివృద్ధికి సంస్థ ద్వారా దోహదపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజు ప్రభాకర్ రెడ్డి వివో అధ్యక్షురాలు ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్లిన ఎస్సై రఘుపతి సన్మానం

**- బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి.**

**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్**

రాయపోల్ ఎస్సైగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందిన విక్కుర్తి రఘుపతి బదిలీ కావడం బాధాకరమని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి అన్నారు. బుధవారం రాయపోల్ మండల ఎస్సైగా గత రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న విక్కుర్తి రఘుపతికి వీడ్కోలు పలుకుతూ ఘన సన్మానం చేశారు. అలాగే నూతనంగా వచ్చిన ఎస్సై మానసకు స్వాగతం పలుకుతూ సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపోల్ ఎస్సైగా విధులు నిర్వహించి ప్రజల ప్రశంసలు పొందిన ఎస్సై రఘుపతి రాయపోల్ నుంచి బదిలీపై వెళ్లడం ఎంతో బాధాకరంగా ఉందన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఎస్సై రఘుపతి మాట్లాడుతూ తాను ఎస్ఐగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మండల ప్రజలు అందించిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. బదిలీలు సహజమని ఎక్కడికి వెళ్ళినా ప్రజల హృదయాలను గెలుచుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఎస్సైగా విధులు నిర్వహించిన తనకు అధికారులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు,మాజీ సర్పంచులు, మాజి ఎంపీటీసీలు, ఆయా గ్రామాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకొని రాయపోల్ నూతన ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టిన మానసకు ఘనంగా సన్మానం చేసి స్వాగతం పలుకుతూ అభినందనలు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రం గౌడ్, బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్, భార్గవ్, మురళి గౌడ్ పాల్గొన్నారు.





# జాతీయ వాదంతో విద్యార్థుల కోసం పనిచేసే సంస్థ ఏబీవీపీ..

**సిద్దిపేట టైమ్స్, నంగునూరు, జులై 9:**

ప్రపంచంలోనే విద్యార్థుల కోసం జాతీయ వాదంతో పనిచేస్తున్న ఏకైక అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ మాత్రమేనని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బుధవారం నంగునూరులో జూనియర్ కళాశాల వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ దేశంలోని విద్యార్థుల్లో జాతీయ భావాలు నింపాలని, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశంలో ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ విద్యార్థుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న ఏబీవీపీ పనిచేస్తోందని అన్నారు. 1949 జులై 9వ తేదీన ఢిల్లీ యూనివర్సిటీ లో నలుగురు విద్యార్థులు, ఒక ప్రొఫెసర్ తో ప్రారంభమైన విద్యార్థి సంఘం ఈరోజుతో 56 లక్షల సభ్యులతో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా కొనసాగుతోందన్నారు. ఎంతో మంది ఏబీవీపీ కార్యకర్తలు ప్రాణ త్యాగాలకు వెనకాడకుండా దేశం కోసం ధర్మం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని అన్నారు. జాతీయస్థాయి నుండి గ్రామీణ స్థాయి వరకు ఎక్కడ ఏ సమస్య ఉన్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ముందు వరుసలో ఉండి పోరాడుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో నా రక్తం నా తెలంగాణ అనే పేరుతో 20వేల యూనిట్ల రక్తదానం చేసి ఉద్యమానికి ఊపిరి పోసిందని తెలిపారు. తెలంగాణ రణభేరి పేరు మీద విద్యార్థులందరినీ తెలంగాణ రాష్ట్రం కోసం ఏకం చేసిందని చెప్పారు. వివేకానందుని మాట ఏబీవీపీ బాట అన్నారు. విద్యార్థులను సత్ప్రవర్తన దేశభక్తి వైపు మలుపుతున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అని అన్నారు. స్వామి వివేకానంద, అంబేద్కర్, భగత్ సింగ్ కలలుగన్న ఆశయాల కోసం ఏబీవీపీ పని చేస్తుందన్నారు. ఈ దేశం కోసం పోరాడిన భరతమాత బిడ్డలని ఎల్లప్పుడు స్మరించుకొని వారి స్ఫూర్తితో విద్యార్థుల్లో దేశభక్తి జాతీయ భావన నింపడానికి ఏబీవీపీ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పెద్ది లవకుమార్, తుపాకుల మధుకర్, దోమల సూర్యం, సాత్విక్ రెడ్డి, యోగేందర్, లక్కపల్లి సాయినాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా సీతక్క జన్మదిన వేడుకలు



**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్:**

మహిళా సంఘాల ఆధ్వర్యంలో సమాఖ్య భవనంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.మహిళలంతా కలిసి కేక్ కట్ చేసి సీతక్కకు శుభాకాంక్షలు తెలియజేశారు. సీతక్క ప్రజా జీవితంలో మంచి పనులను కొనసాగించడానికి వీలుగా దేవుడు శక్తిని,మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని మహిళలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్,టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంచమి వినోద్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు,సీసీలు,సీఏలు తదితరులున్నారు.





# ఎస్సై మానసకు సన్మానం

**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్**

నూతనంగా వచ్చిన ఎస్ఐ మానసను రాయపోల్ మండల ఆర్ఎంపీ, పిఎంపి డాక్టర్లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి అభినందనలు తెలిపడం జరిగిందని మండల ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆర్ఎంపీ, పిఎంపి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం రాయపోల్ మండల కేంద్రం పోలీస్ స్టేషన్ లో ఎస్సై మానసను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండలంలో శాంతిభద్రతలు కాపాడటంలో నేరాలు నియంత్రణ చేయాలని, జిల్లాలో రాయపోల్ మండలాన్ని ఆదర్శంగా నిలపాలన్నారు. మండల ఆర్ఎంపి, పి.ఎం.పి అసోసియేషన్ రాయపోల్ మండల నూతన కమిటీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,ఉపాధ్యక్షులు చంద్ర శేఖర్,ముఖ్య కార్యదర్శి గాల్ రెడ్డి,కోశాధికారి బాల చారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి, పి.ఎం.పి డాక్టర్లు వెంకటేశం, నర్సింలు, చందు, బాల చారి తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి వివేక్ వేంకటస్వామిని కలిసిన జి శ్రీనివాస్..

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట జూలై 09**

తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వేంకటస్వామిని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు జి శ్రీనివాస్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగ వివేక్ సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని, అందుకు అనుగుణంగా అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు.



# పీసీసీ చీఫ్ ను కలిసిన కృష్ణ గౌడ్

**సిద్దిపేట టైమ్స్,తూప్రాన్ /మనోహరాబాద్ :-**

తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను మనోహరాబాద్ మండల కేంద్రం కు చెందిన మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ర్యాకల కృష్ణ గౌడ్ బుధవారం హైదరాబాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా పనిచేయాలని పీసీసీ చీఫ్ తెలిపినట్లు కృష్ణ గౌడ్ తెలిపారు. ఆయనతో పాటు కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ విద్యారంగ పటిష్టతకు చర్యలు చేపట్టాలి

**- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి.**

**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్**

ప్రభుత్వ విద్యారంగ పటిష్టతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి డిమాండ్ చేశారు. బుధవారం రాయపోల్ మండలం వీరారెడ్డిపల్లి, వీరనగర్, దొడ్లపల్లి, వడ్డేపల్లి,సయ్యద్ నగర్, రామారం, గొల్లపల్లి,ఉదయపూర్,కొత్తపల్లి,రాంసాగర్, ముంగీస్ పల్లి, చిన్న మాసాన్ పల్లి పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరంలో ప్రభుత్వం చేపట్టిన బడిబాట, టీఎస్ యూటీఎఫ్ చేపట్టిన ఎన్రోల్మెంట్ ప్రచారజాత ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్షకు పైగా విద్యార్థుల నమోదు జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ప్రీప్రైమరీ తరగతుల నిర్వహణ,తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.పర్యవేక్షణాధికారులు డీఈవో, డిప్యూటీ ఈవో, ఎంఈవోల ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేసి పటిష్టమైన తనిఖీ యంత్రంగాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్య అధికారి సత్యనారాయణ రెడ్డి,జిల్లా కార్యదర్శులు టి.శివలింగం, ఎం. రవీందర్, రాయపోల్ మండల అధ్యక్షులు పి.శ్రీధర్, ఉపాధ్యక్షురాలు విజయ, ఉపాధ్యాయులు న్నారు.

# తిగుల్ ఎస్సీ హాస్టల్ వార్డెన్ కుమారస్వామినీ సస్పెండ్ చేయాలి..

**- యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సిద్దిపేట కలెక్టరేట్ ఎస్సీ డిపార్ట్మెంట్ లో వినతిపత్రం అందజేత..**

**-యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ**

**సిద్దిపేట టైమ్స్, గగదేవ్ పూర్; జూలై 09**



జగదేవ్ పూర్ మండలం తిగుల్ ఎస్సీ హాస్టల్ ను గత నెల 24వ తేదీన సందర్శించి, విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా బృందం నేడు హాస్టల్ వార్డెన్ కుమారస్వామిని సస్పెండ్ చేయాలని సిద్దిపేట కలెక్టరేట్ లోని ఎస్సీ డిపార్ట్మెంట్ లో లక్ష్మణ్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి చంద్లాపురం మధు మాట్లాడుతూ తిగుల్ హాస్టల్ లో కనీస మౌలిక వసతులు లేవని పేర్కొన్నారు, విద్యార్థుల మూత్ర శాలలో లెట్రిన్ నిండుకున్న శుభ్రంచేయించని వార్డెన్. స్నానాల గదులు కూడా అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు, గత సంవత్సరం విద్యార్థుల కాస్మొటిక్ చార్జీలు ఆరు నెలల నుండి విద్యార్థులకు ఇవ్వకుండ కాలయాపన చేశారు వార్డెన్, విద్యార్థులు అడిగితే అవి మర్చిపోండి డబ్బులు రావు, ఈ సంవత్సరం నుండి ఇస్తాను అని విద్యార్థుల కి చెప్పడం సిగ్గుచేటన్నారు, విద్యార్థులకు నూతన మెనూ పెట్టడం లేదు అన్నారు, అల్పాహారం లో అన్నం సాంబార్ పెడుతున్నారు, స్నాక్స్ మెనూ ప్రకారం పెట్టడం లేదు అని వాపోయారు. హాస్టల్ వార్డెన్ డైలీ రావడం లేదని అన్నారు. వెంటనే జిల్లా అధికారులు తనిఖీ చేసి విధులు నిర్వహించని వార్డెన్ నీ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులతో కలసి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నాచారం శేఖర్, స్వామి, చరణ్, వినయ్ పాల్గొన్నారు.



## మంత్రి రాజనర్సింహకు కలిసిన కనిగిరి లింగం

**సిద్దిపేట టైమ్స్ తూప్రాన్ /మనోహరాబాద్ :**

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ను ఆయన నివాసంలో రాష్ట్ర మాజీ పీసిసి రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ రీజినల్ కన్వీనర్ కనిగిరి లింగం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయి కుమార్ లు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. మెదక్ జిల్లాలోని నర్సాపూర్, తూప్రాన్ మండలాల్లోనీ ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. డయాలసిస్ కేంద్రాలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావడంతో డయాలసిస్ రోగులకు ఎంతో మేలు జరిగిందని ఇప్పటికే 1000 మందికి పైగా రోగులు డయాలసిస్ సేవను వినియోగించుకోవడంతో మంత్రి ని కలిసి ఆయన కృషిని కొనియాడుతూ కృతజ్ఞతలు తెలియజేశారు. సామాన్య ప్రజలకు చేరువగా వైద్యసేవలు అందిస్తుండం పై హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## మంత్రి పొన్నం చొరవతో హుస్నాబాద్ ఆలయాలకు రూ.85 లక్షల నిధులు మంజూరు

**సిద్దిపేట టైమ్స్ హుస్నాబాద్:**

హుస్నాబాద్ నియోజకవర్గంలో ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అభ్యర్థన ఫలించింది. ఆయన విజ్ఞప్తి మేరకు ఎండౌమెంట్స్ శాఖ మంత్రి కొండా సురేఖ రూ.85 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. ఈ మేరకు విడుదలైన ఉత్తర్వులను ఎండౌమెంట్స్ శాఖ మంత్రి మంత్రి పొన్నంకు పంపించారు. వివిధ ఆలయాలలో అభివృద్ధి పనుల కోసం ఈ నిధులు కేటాయించబడ్డాయి. వీటిలో కొన్ని పనులు దశలవారీగా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. పనుల ప్రాధాన్యత, నిధుల లభ్యత ఆధారంగా టెండర్లు త్వరలో ఆహ్వానించనున్నారు. మంజూరైన ప్రధాన నిధుల వివరాలు రూ.38 లక్షలు శ్రీ మహాచండీ దేవాలయం, మహ్మదాపూర్ గ్రామం, హుస్నాబాద్ మండలం, రూ.47 లక్షలు శ్రీ పెద్దమ్మ దేవాలయం, గోవర్ధనగిరి గ్రామం, అక్కన్నపేట్ మండలం. ఈ రెండు ఆలయాల అభివృద్ధికి కలిపి మొత్తం రూ.85 లక్షల నిధులు విడుదలయ్యాయి. ఇందులో శ్రీ పెద్దమ్మ ఆలయానికి సంబంధించిన నిధులు ఇప్పటికే డిపాజిట్ రూపంలో చెల్లించబడ్డాయి. శ్రీ మహాచండీ ఆలయానికి సంబంధించిన నిధులు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. ప్రాంత ప్రజల విశ్వాస కేంద్రాలుగా ఉన్న ఈ ఆలయాల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తయ్యేందుకు అవసరమైన సహకారం అందించాలని, సంబంధిత అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి ముందుకు రావాలని ఎండౌమెంట్స్ శాఖ విజ్ఞప్తి చేసింది. పొన్నం ప్రభాకర్ వ్యక్తిగతంగా ఈ ఆలయాలను సందర్శించి, అక్కడి స్థితిగతులపై అవగాహనకు వచ్చిన అనంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఆయన చొరవతోనే ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు విడుదల చేయడం గమనార్హం. ఇది మంత్రి పొన్నం ప్రతిబద్ధతకు మరో నిదర్శనంగా అభివర్ణిస్తున్నారు పార్టీ శ్రేణులు.



## పూడ్చిన కాల్వను పునరుద్ధరించాలని ఎమ్మార్వో కు వినతి పత్రం

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట జూలై 9**

రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన గొల్లపల్లి సాయాగౌడ్ అనే రైతు చెరువు అలుగు కుంట కాలువను పూర్తిగా ధ్వంసం చేసి పూడ్చి వేశారంటూ మండల తహసిల్దార్ రజని కుమారికి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా సాయాగౌడ్ మాట్లాడుతూ లక్ష్మాపూర్ గ్రామంలో ఉన్న ఊర చెరువు అలుగు నీళ్లు తిమ్మరగాయకుంట అలుగు కాలువ నీళ్లు పోయే దగ్గర మా పక్క భూమి వాళ్ళు కాలువను పూర్తిగా ధ్వంసం చేసి పూడ్చి వేశారని తెలిపారు. అదే కాకుండా మా పట్టా సర్వే నెంబర్ 226 అ 1 మరియు 227 ఇ/3 గల భూములో నుండి నీళ్ళు పోయే విధంగా చేశారని పేర్కొన్నారు. ఈ విషయమై తాను మండల తాసిల్దార్ రజనీకుమారికి ఫిర్యాదు చేశారు..ఈ కాల్వ పూడ్చుడం వల్ల లక్ష్మాపూర్ గ్రామంలో ఉన్న 100 మంది రైతుల పంట పొలాలకు మరియు చుట్టుపక్కల పొలాలను పంట వెయ్యకుండా ధ్వంసం చేస్తున్నారు ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా కాల్వ పూడ్చిన దాన్ని అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని కాలువ తీసి రైతులను ఆదుకోవాలని వ్యవసాయదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.



## ఎమ్మెల్యే పల్లాకు ఆకునూరు నాయకుల పరామర్శ

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

ప్రమాదానికి గురై ఆపరేషన్ అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్రెడ్డిని బుధవారం మండలంలోని ఆకునూరు బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్ మొయినాబాద్ లోని వ్యవసాయ క్షేత్రంలో పరామర్శించారు. పరామర్శించిన వారిలో నాయకులు సుంకరి మల్లేశం గౌడ్, కోతి దాసు, శనిగరం లక్ష్మణ్, శనిగరం రమేష్, జంగిటి బిక్షపతి, కడుదూరి వీరయ్య, రణం ప్రశాంత్, కోతి ఆంధ్రయ్య,కూస మహేష్ రెడ్డి, మల్లమర్రి నవీన్, ముచ్చాల వంశీ, గోనేపల్లి మహేష్, తాటికొండ చక్రధర్, మీనుగు హరీష్ తదితరులు ఉన్నారు.

# నసమాజం మనుగడకు విద్య మూలం..

**- తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**సిద్దిపేట టైమ్స్, సైఫాబాద్, హైదరాబాద్ జూలై 09**



తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆధ్వర్యంలో కమిషనర్ సంచాలకుల పాఠశాల విద్యా కమిషన్ వారు రాష్ట్రం లోని అన్ని జిల్లాలలోని ప్రభుత్వ పాఠశాలల కమిషనర్ సంచాలకుల పాఠశాల విద్యా కమిషన్ డాక్టర్ ఇ.నవీన్ నికోలస్ ఐఎఎస్, మరియు రాష్ట్ర స్థాయి విద్య అధికారుల తో సమీక్ష,మరియు అన్ని జిల్లాల విద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పరిచినటువంటి ప్రీ ప్రైమరీ స్కూల్ లపై మరియు బెస్ట్ అవైలబుల్ స్కూల్ లకు ఎంపికైనటువంటి పాఠశాలలలో ప్రత్యేక శ్రద్ధ వహించి వహించాలి. ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఖాన్ కాడమీ ఆన్లైన్ తరగతుల అమలు కోసం వివరణాత్మకంగా సూచనలు సూచించారు. TGREIS,MS మరియు KGBV ల (9 నుండి 12 తరగతులు) విద్యార్థులకు ఫిజిక్స్ వాలా సంస్థ ద్వారా NEET/IIT/CLAT కోచింగ్ అమలు కోసం వివరణాత్మక సూచనలు జారీ చేయబడ్డాయి అని అన్నారు. FLN AXL కార్యక్రమం ఇప్పటికే 554 పాఠశాలల్లో అమలు చేయబడింది మరియు 5651లో 3 నుండి 5 తరగతులకు అమలు చేయాల్సి ఉంది. ఈ కార్యక్రమానికి అవసరమైన కంప్యూటర్లు త్వరలో TGTS ద్వారా అందించబడతాయి అని వ్యక్తపరిచారు.

ప్రతి జిల్లా విద్యాధికారులు ప్రతి పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు మంచి విద్యా బోధనలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు విద్యాబోధనలతో పాటు మానసిక ఒత్తిడి కలగకుండా అలాగే శారీరకంగా క్రీడలు నిర్వహించాలని డీఈవో లను ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లకు,టీచర్లకు సూచించాలని ఆదేశాలు జారి చేశారు. అలాగే రాష్ట్రంలోని కొంతవరకు ప్రభుత్వ పాఠశాలలో దుస్తులు,పాఠ్యపుస్తకాలు ఇతర సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశం అనంతరం చైర్మన్ వెంకటయ్య గారికి డాక్టర్ ఇ.నవీన్ నికోలస్ ఐఎస్ఎస్ గారు ఇతర అధికారులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో చైర్మన్ వెంకటయ్య గారితో పాటు కమిషన్ సభ్యులు జిల్లా శంకర్,రాంబాబు నాయక్,డాక్టర్ ఇ.నవీన్ నికోలస్ ఐఎస్ఎస్ కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, రాష్ట్ర స్థాయి విద్యాధికారులు,వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల విద్యాధికారులు,ఇతర ప్రభుత్వ అధికారులు డి బి ఎఫ్ శంకర్ ఇతరులు ఉన్నారు





# ఘనంగా ఏబీవీపీ 77వ జాతీయ విద్యార్థి దినోత్సవం

**సిద్దిపేట టైమ్స్ హుస్నాబాద్:**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం మరియు 77వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక గాంధీ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం ఏబీవీపీ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ABVP సిద్దిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే విద్యార్థుల కోసం జాతీయవాదం కోసం పనిచేస్తున్న ఏకైక అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ అని, దేశంలో జాతీయ భావాలు విద్యార్థుల్లో నింపాలని మరియు అలాగే కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశంలో ఉన్న విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ విద్యార్థుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న సంస్థ ఏబీవీపీ అని అన్నారు. 09 జులై 1949 ఢిల్లీ యూనివర్సిటీలో నలుగురు విద్యార్థులు మరియు ప్రొఫెసర్ తో ప్రారంభమైన విద్యార్థి సంఘం ఈరోజుతో 60 లక్షల సభ్యత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా కొనసాగుతుందినీ, విద్యార్థులను జాతీయ భావజాల, దేశభక్తులుగా తీర్చిదిదుతూ వ్యక్తి నిర్మాణం ద్వారానే జాతీయ పునర్నిర్మాణంకై పనిచేస్తున్నాం అని, జాతీయ జెండా కోసం ఈ దేశం కోసం ఎంతో మంది ఏబీవీపీ కార్యకర్తలు ప్రాణ త్యాగాలకు వెనకాడకుండా దేశం కోసం ధర్మం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని వారు అన్నారు. జాతీయస్థాయి నుండి గ్రామీణ స్థాయి వరకు ఎక్కడ ఏ సమస్య ఉన్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ముందు వరుసలో ఉండి పోరాడుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా నా రక్తం నా తెలంగాణ అనే పేరుతో 20 వేల యూనిట్ల రక్తదానం చేసి ఉద్యమానికి ఊపిరి పోసిందని మరియు అలాగే తెలంగాణ రణభేరి పేరు మీద విద్యార్థులందర్నీ తెలంగాణ రాష్ట్రం కోసం ఏకం చేసిందని అన్నారు. వివేకానందుని మాట ఏబీవీపీ బాట మన ఉద్దేశంతో విద్యార్థులని సత్ప్రవర్తన దేశభక్తి వైపు మలుపుతున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అని అన్నారు. విద్యార్థులందరికీ వారు జాతీయ విద్యార్థి దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే స్వామి వివేకానంద అంబేద్కర్ భగత్ సింగ్ కలలు గన్న ఆశయాల కోసం ఏబీవీపీ పని చేస్తుంది అన్నారు,ఈ దేశం కోసం జాతీయత కోసం పోరాడిన భరతమాత బిడ్డలని ఏబీవీపీ ఎప్పుడు స్మరించుకొని వారి స్ఫూర్తితో విద్యార్థుల్లో దేశభక్తి జాతీయభావన నింపడానికి ఏబీవీపీ ఎల్లప్పుడు పనిచేస్తుందని అన్నారు .ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి భీమగోని చరణ్, నగర ఉపాధ్యక్షులు రాజు, రాహుల్, నగర సంయుక్త కార్యదర్శి అంజి, సోషల్ మీడియా కన్వీనర్ భాను, SFD కన్వీనర్ రుత్విక్, రాజేష్, సంతోష్, నగర కార్యవర్గ సభ్యులు పూర్ణచందర్, పూర్వ కార్యకర్తలు కొత్తపల్లి అశోక్, దొడ్డి శ్రీనివాస్, బొమ్మగాని సతీష్, సంపత్ నాయక్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# హుస్నాబాద్ నూతన ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన పి. లక్ష్మారెడ్డి

**సిద్దిపేట టైమ్స్ హుస్నాబాద్:**

హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా పి. లక్ష్మారెడ్డి, బుధవారం రోజు పదవీ బాధ్యతలు చేపట్టిన తదానంతరం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్., ని కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సైని అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతోకల వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. తరచుగా గ్రామాలను సందర్శించాలని తెలిపారు. విపిఓ వ్యవస్థను మరింత మెరుగుపరిచి వారంలో మూడు నాలుగు సార్లు గ్రామాలకు వెళ్ళేటట్లు షెడ్యూల్ తయారు చేసుకోవాలని సూచించారు.



# కార్మిక,ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగ భారీ కార్మిక,ప్రజా ప్రదర్శన**

**సిద్దిపేట టైమ్స్ హుస్నాబాద్:**

కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి,ప్రజలపై భారాలు మోపుతూ కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్లబండి శశిధర్ అన్నారు. దేశ వ్యాపితంగా కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా హుస్నాబాద్ పట్టణంలో సీఐటీయూ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన అంబేద్కర్ చౌరస్తా నుండి మల్లె చెట్టు చౌరస్తా మీద బస్టాండ్ వరకు జరిగింది.ఈ కార్యక్రమాన్నుద్దేశించి శశిధర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాల రాస్తుందని కనీస వేతనాల అమలు కాకుండా పని గంటలు పెంచిన కార్మికుల శ్రమలను దోచుకునేందుకు వీలుగా పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక కోడలను తీసుకువచ్చే కార్మిక వర్గాకి నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం చేశారు. ఈ కార్మిక కోడ్ లను రాష్ట్రాలలో వాళ్ల వీలు కనుగుణంగా అమలు చేసుకునే విధంగా అవకాశం కల్పించాలని దాంట్లో భాగంగానే రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పని 8 నుండి 10 గంటలకు పెంచుతూ జీవోను జారీ చేసిందని అన్నారు.కార్మికుల శ్రమనుద్దోచుకునే కార్మికకోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించుకోవాలని, సంఘటిత సంఘటిత కార్మికులకు 26 వేల కనీస వేతనాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలలో వాటాల విక్రయం విదేశీ ప్రత్యక్ష పెట్టబడులను వెంటనే ఆపాలని ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని కోరారు. మున్సిపల్,ఆశ అంగన్వాడి, గ్రామపంచాయతీ కార్మికులు సేమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కాంట్రాక్టర్ ఉద్యోగులు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి కనీస మద్దతు ధర కనిపించాలని వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను ఉసంహరించుకోవాలని, ఉపాధి హామీ చట్టాన్ని కూలీలకు దూరం చేసే విధానాలను ఉసంవరించుకొని కూలీలకు రెండు వందల రోజులు పని కల్పించాలని,రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమ్మెలో మున్సిపల్ కార్మికులు, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ కార్మికులు, హమాలీలు, వ్యవసాయ కార్మికులు, రైతులు, కల్లుగీత కార్మికులు, తదితర రంగాల కార్మికులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో ప్రజా సంఘాల నాయకులు గూగులోతు శివరాజ్, బి ఎస్ పి పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పచ్చిమట్ల రవీందర్, నాయకులు రాజు,విక్రమ్, సతీష్, రవీందర్, నాయకులు శ్రీకాంత్, సాయిలు, నాగేందర్, రాజయ్య, కొమురయ్య, సంపత్, వెన్నెల,విమల, స్వప్న, స్వరూప, లత, రేణుక, ప్రశాంత,కార్మికులు పాల్గొన్నారు






https://siddipettimes.com
సిద్దిపేట టైమ్స్
తెలుగు దినపత్రిక


# నేను ఒకప్పుడు టీచర్ నే..

**విద్యార్థులను సొంత పిల్లగా భావించి విద్యాబుద్ధులు నేర్పాలి**
**మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించి ఆరోగ్యంగా ఎదిగేలా చూడాలి..**
**జిల్లా కలెక్టర్ కే. హేమావతి**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట ప్రతినిధి; జూలై 09**

నేను ఒకప్పుడు టీచర్ నే.. విద్యార్థులను సొంత పిల్లగా భావించి విద్యాబుద్ధులు నేర్పాలని, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించి ఆరోగ్యంగా ఎదిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ కే. హేమావతి ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ తొగుట మండల కేంద్రంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్ ను మరియు నిర్మాణ ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కంకర, ఇసుక, రాడ్ అన్ని సమపాళ్లలో కలిపి పది కాలాల పాటు మన్నికగా ఉండేలా ఇళ్ల నిర్మాణాలను దగ్గర ఉండి కట్టించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం తొగుట జడ్పీ హైస్కూల్ ను సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మెనూ ప్రకారం కాకుండా ఒక కూర మరియు గుడ్డు మాత్రమే






ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేసి వివరాలను డీఈఓ కు పంపించాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. మధ్యాహ్నం భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడి భోజనం రుచికరంగా ఉందా అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేందుకు ప్రభుత్వం రోజువారి మెనూ ను మధ్యాహ్న భోజనం కోసం రూపొందించ్చిందని నేను మళ్ళీ వస్తానని మెనూ ప్రకారం భోజనం లేకుంటే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. అలాగే నేను ఒకప్పుడు టీచర్ నే అని విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి విద్యాబుద్ధులు నేర్పి భావి వి పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ పర్యటనలో తొగుట తాసిల్దార్ శ్రీకాంత్, ఎంఈఓ నర్సయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గ ద్రోహి

**- నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి**
**- 29 చట్టాలను తిరిగి తీసుకురావాలి**
**- కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి**
**- స్కీం వర్కర్లందరినీ పర్మినెంట్ చేయాలి**
**- సిద్దిపేట జిల్లాలో సమ్మె విజయవంతం**
**- కార్మిక సంఘాల ఐక్యవేదిక**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట అర్బన్, జూలై 9:**

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గ ద్రోహి అని కార్మిక సంఘాల నాయకులు హెచ్ఎంఎస్ ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రావు , సిఐటియు రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కృష్ణపురం లక్ష్మణ్, బిఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి మంచే నరసింహులు అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగో లేబర్ కోడు లను వెంటనే రద్దు చేయాలని, 29 రకాల చట్టాలను వెంటనే తీసుకురావాలని స్కీం వర్కర్లందర్నీ పర్మినెంట్ చేయాలని కనీస వేతనం ప్రతి కార్మికుడికి 26 వేల రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో బుధవారం సార్వత్రిక సమ్మె లో కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో చర్చి గ్రౌండ్ నుండి విక్టరీ టాకీస్ మీదుగా పాత బస్టాండ్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో ప్రతిపక్షాలు వ్యతిరేకించినా 29 చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ఆమోదించుకొన్నదన్నారు. దీని ఫలితంగా కార్మికులను కట్టు బానిసలుగా మార్చే పద్ధతి తీసుకోవచ్చి కార్మికుల శ్రమను దోపిడీ చేసి పెట్టుబడిదారులకు లాభాలు ఆర్జించే విధంగా ఈ కోడ్లు ఉపయోగపడుతుందన్నారు. అలాగే కనీస వేతనం చట్టాన్ని రద్దుచేసి రోజుకు 176 నెలకు 4725 రూపాయలు వేతనం వచ్చే విధంగా చట్టంలో మార్పు చేసిందని వీటి ఫలితంగా కార్మికులు బ్రతికి బట్ట కట్టే పరిస్థితి లేదని అన్నారు. స్కీం వర్కర్లుగా కొనసాగుతున్న




అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం, మున్సిపల్, గ్రామపంచాయతీ,మెప్మా తదితర వర్కర్లందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం 26000 ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమరశీల పోరాటాలతో విశాల ఉద్యమాలు నిర్మించి ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో కూల్చి వేస్తామని హెచ్చరించారు. ఈ సమ్మె కార్యక్రమంలో వామపక్ష పార్టీలు సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి,తెలంగాణ ప్రజా ఫ్రాంట్ నాయకులు సత్తయ్య సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ ప్రదర్శనలో కార్మిక నాయకులు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్,తునికి మహేష్,మామిడాల కనకయ్య,చింతల వెంకటయ్య,ఎఐటియుసి జిల్లా సహాయకార్యదర్శి బెక్కంటిసంపత్,కర్నాల చెంద్రం, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు పిండి అరవింద్,ప్రధాన కార్యదర్శి బండారు నర్సింలు,బాయికాడి శ్రీనినాస్,హెచ్ ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు ఇదారి మల్లేశం ,కౌసల్య, లలిత,రమేష్, భూలక్ష్మి, నీరజ,అరుణ,శ్రీలత,మేఘమాల,కళావతి ,గుఱ్ఱం నర్సింలు,డబ్బేట రాజయ్య,వినోద,కృష్ణవేణి, మమత, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శివ్వంపేట లో ర్యాలీ,రాస్తారోకో

**- కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ న్నా రద్దు చేయాలని**
**. ఉపసంహరించుకోవాలని**
**. పని గంటల పెంపు జీవో 282 ను రద్దు చేయాలని**
**- కనీస వేతనం రూ.,26,/ వేలు చెల్లించాలని**

**సిద్దిపేట టైమ్స్ శివంపేట్**

శివ్వంపేట లోని రామాలయం గుడి నుంచి తూప్రాన్ నర్సపూర్ ప్రధాన రహదారి పై వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ * కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడు అమలు చేస్తుందని అన్నారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను ముందుకు తీసుకొచ్చిందని అన్నారు. 20252026






బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుకూలంగా కేటాయింపులు చేసిందన్నారు. సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టింది అన్నారు. ఉపాధి నిరుద్యోగం అధిక ధరలు ఆకలి అసమనతలు ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా ఈ సమస్యలను మరింత తీవ్ర రూపంలో దాల్చే ఆర్థిక విధానాలకు విచక్షణారహితంగా అమలు చేస్తుందని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్ లు, అసోసియేషన్లు 2025 జులై 9న దేశభ్ర సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించయని అన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 4 లేబర్ కోడ్ లను అమల్లోకి తెస్తున్నారనీ అన్నారు. 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారని అన్నారు. సామాజిక భద్రత పథకాలను నిధులు తగ్గిస్తుందని అన్నారు

# దేశవ్యాప్త సమ్మె సందర్భంగా దుబ్బాకలో మహా ధర్నా

**- 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి**
**- 29 రకాల కార్మిక చట్టాలను పునరుద్ధరించాలీ**
**- సిఐటియు జిల్లా కోశాధికారి జి. భాస్కర్**

**సిద్దిపేట టైమ్స్ , దుబ్బాక ప్రతినిధి**

దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలోనీ వివిధ మండలాల కార్మికులతో గాంధీ విగ్రహం నుండి మార్కెట్ వరకు బారి ర్యాలీ నిర్వహించి అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి G.పద్మ అధ్యక్షతన బారి బహిరంగ సభ నిర్వహించారు.ఈ సమ్మె సభకు ముఖ్యఅతిథిగా CITU జిల్లా కోశాధికారి జి.భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదనీ విమర్శించారు.ఈ చర్యలు భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 19(1)సి, ఆర్టికల్ 21, 24, 39(డి)కి విర్దుమైనవనీ అన్నారు. కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుందనీ,కార్మికుల సమిష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతు,సమ్మె హక్కుకు సైతం కోల్పోతారని మండిపడ్డారు.ఉద్యోగ భద్రత, ఉపాధి కోల్పోతారనీ కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందన్నారు. నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలనీ,అసంఘటిత రంగ కార్మికులు,కాంట్రాక్ట్ కార్మికులు మరియు స్కీమ్ వర్కర్లతో సహా కార్మికులందరికీ జాతీయ స్థాయిలో కనీస వేతనం నెలకు రూ.26000/గా నిర్ణయించాలనీ డిమాండ్ చేశారు. ఔట్సోర్స్, ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్, అప్రెంటిస్లు, ట్రైనీలు వంటి రూపాలలో వివిధ పథకాల క్రింద పనిచేస్తున్న కార్మికులు ఎవరినీ క్యాజువలైన్ చేయరాదనీ,కాంట్రాక్ట్ కార్మికులకు సమానమైన పనికి







సమాన వేతనం అమలు చేయాలనీ,నెలకు కనీస పెన్షన్ రూ.9000/ ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. అనేక పరిశ్రమలలో, రంగాల్లో పనిచేసే కార్మికులకు, ఉద్యోగులకు పిఎఫ్,గ్రాడ్యుటి, ఈఎస్ఐ చట్టాలలో అనేక మార్పులు చేస్తూ కార్మికులను, ఉద్యోగులను ఈ కేంద్ర BJP ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు.బీడీ రంగాల్లో పనిచేసే అందుకే కార్మికులకు రిటైర్మెంట్ పెన్షన్ నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు భవన నిర్మాణరంగా కార్మికులకు 1966 సెస్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. అసంఘటిత కార్మికులు మరియు వ్యవసాయ కార్మికులతో సహా అన్ని తరగతుల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలన్నారు. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్దరించి,ఎన్పిఎస్ మరియు యుపిఎస్ ను రద్దు చేయాలనీ, బోనస్,ప్రావిడెంట్ ఫండ్ యొక్క చెల్లింపు మరియు అర్హతపై అన్ని సీలింగ్ లను తొలగించి గ్రాట్యుటీ మొత్తాన్ని పెంచాలనీ డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ విభాగాల ప్రైవేటీకరణను వెంటనే ఆపాలని,విద్యుత్ (సవరణ) బిల్లు 2022ను ఉపసంహరించుకోవానీ,విద్యుత్ ప్రైవేటీకరణను ఆపాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు S. లక్ష్మీ, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.ప్రవీణ,కవివిధ రంగాల కార్మికులు నాగరాణి, దీన,భూలక్ష్మి,,శ్యామల, వసంత ,రమా, కవిత ,విజయ, భాగ్యలక్ష్మి, కవిత, మంజుల ,ప్రశాంత్, శ్రీనివాస్ ,బత్తుల రాజు, సాజిద్ ,ఎల్లం,అంజయ్య మాణిక్యం నరసింహులు జమున మహేష్,బాలమణి, షాహిన్ లక్ష్మీ,బాలరాజు, అంగన్వాడి,ఆశ, మధ్యన భోజనం, గ్రామపంచాయతీ కార్మికులు, హమాలీ ,భవన నిర్మాణం, బీడీ, ఐకెపి VOA, మెప్మా ఆర్పీలు, వివిధ రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్**

ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పడాల రాములు అన్నారు.బుధవారం మహిళా సమైక్య కార్యాలయంలో ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించి సంవత్సరంం పూర్తయిన సందర్భంగా ఇందిరా మహిళ శక్తి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పడాల రాములు హాజరై మాట్లాడారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబనకు అనేక పథకాలు తీసుకొచ్చిందని,స్వయం ఉపాధి, బ్యాంకు లింకేజి రుణాలు,వడ్డీ లేని రాయితీ రుణాలు,ఆర్టీసీ బస్సుల కోసం పెట్టుబడి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల మరమ్మతు చేయడంతో పాటు పలు కార్యక్రమాలు మహిళల ద్వారానే చేపడుతుందన్నారు.ఈ అవకాశాలు వినియోగించుకోని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఆయన వెంట మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంచమి వినోద్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు తదితరులన్నారు.




# కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన విద్యార్థి, నిరుద్యోగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించండి!

**- దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలిపిన లెఫ్ట్ విద్యారి సంఘాలు.!!**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట జూలై 09**

కేంద్రంలో పాలన చేస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి,నిరుద్యోగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా మరియు కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు సిద్దిపేటలో జరిగిన సమ్మెలో పీ.డీ.ఎస్.యు,ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ , పీవైఎల్ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి. శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల శంకర్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్ మాట్లాడుతూ దేశంలోని కార్మిక వర్గాన్ని,ప్రభుత్వరంగ సంస్థలను పెట్టుబడిదారులకు తాకట్టుపెట్టి ,కార్మికుల హక్కులను హరించివేసే విధంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను మరియు మూడు నల్లసాగు చట్టాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధర అమలు చేయాలని కోరారు. అదే విధంగా నూతన జాతీయ విద్యావిధానం 2020 మరియు యూజీసీ నూతన నిబంధనలను తీసుకొచ్చి విద్యా వ్యవస్థ పై ఆధిపత్యం చెలాయిస్తున్నదనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వ విద్యాలయాల్లో కేంద్ర ప్రభుత్వ జోక్యం సరికాదన్నారు. ఇది ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకమన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చూడాలన్నారు. ఇకనైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక,విద్యార్తి, నిరుద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి సుధాకర్,ప్రసన్న కుమార్, కొండం సంజీవ్, ప్రభు కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# శ్రీరామ శర్మ ఆకస్మిక మృతి తీరనిలోటు

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన నాగిళ్ల శ్రీరామ శర్మ ఆకస్మిక మృతి తీరని లోటని గ్రామ మాజీ సర్పంచ్ వెలగల రఘువీర్ అన్నారు. గ్రామంలో శ్రీరామశర్మ అకాల మరణం లో భాగంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో విద్యార్థులకు ఎన్నో నీతి బోధలు చేశారని అన్నారు. బడిలో చక్కటి తెలుగు తోపాటు విద్యాబుద్ధులు నేర్పారని అన్నారు. మాజీ ఎంపీపీ తోకల ఉమారాణి మాట్లాడుతూ చుట్టుపక్కల ప్రాంతాలకు అందరికీ ఆదర్శప్రాయుడిగా నిలిచారని కొనియాడారు. చేర్యాల పెద్దమ్మ గడ్డ పాఠశాల తో పాటు, దూలిమిట్ట, ఆకునూరు పాఠశాలల్లో పనిచేసి ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పారని ఆకునూరు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అయోధ్య అన్నారు. ఈ సంతాప సభలో మాజీ సర్పంచ్ రామరెడ్డి, జాక్ చైర్మన్ చక్రధారి, సూర్యం, మాజీ ఎంపిటిసి కనకయ్య, యూత్ లీడర్ వెంకటేష్ యాదవ్, మధు యాదవ్, మహేష్ ప్రసాద్, దూల రాజేశ్వరి తో పాటు గ్రామస్తులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# లక్ష్మీపూర్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు

**సిద్దిపేట్ టైమ్స్ బెజ్జంకి**

మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో శాంతి భద్రతల బలోపేతానికి, ప్రజల ఆస్తి రక్షణ మరియు దొంగతనాలను అరికట్టేందుకు బెజ్జంకి ఎస్ఐ సౌజన్య ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో ఆధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలకు గ్రామాలలో సంగీత కార్యక్రమాలు చోటు చేసుకోకుండా చూడవచ్చు అని, అదేవిధంగా సీసీ కెమెరాలు కీలకంగా మారడమే కాకుండా అనేక అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై శంకర్ రావు, ముక్కిస రత్నాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి కృష్ణాకర్, జనార్ధన్ రెడ్డి, పల్లె రాజు తదితరులు పాల్గొన్నారు



## దౌల్తాబాద్ ఎస్సై కి బిజెపి నేతల సన్మానం

**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్**

నూతనంగా వచ్చిన ఎస్ఐ అరుణ్ కుమార్ కు మండల బిజెపి నేతలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి అభినందనలు తెలిపడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## 24 నుంచి వైఎంసీఏ కార్గిల్ విక్టరీ స్పోర్ట్స్ ఫెస్టివల్

**వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ ప్రధానకార్యదర్శి ప్రిస్ట్ లీ గైస్**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, జూలై 09:**

వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ నారాయణగూడ బ్రాంచి ఆధ్వర్యంలో ఈ నెల 24,25,26తేదీల్లో 25వ వార్షిక వైఎంసీఏ కార్గిల్ విక్టరి స్పోర్ట్స్ ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి ప్రిస్ట్ లీ గైస్, ప్రతినిధి బిజె వినయస్వరూప్ తెలిపారు. బుధవారం నారాయణగూడలోని వైఎంసీఏలో వారు మాట్లాడుతూ బాల బాలికలకు సీనియర్స్, జూనియర్స్ విభాగంలో లాన్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్, బాస్కెట్ బాల్, వాలీ బాల్, ఖోఖో, కబడ్డి, కరాటే, చెస్, కిక్ బాక్సింగ్, బాక్స్ క్రికెట్, మార్చ్ ఫాస్ట్ తదితర పోటీలు ఉంటాయని తెలిపారు. 17 ఏళ్ళ లోపు విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనుటకు అర్హులు. ఈనెల 22వ తేదీ లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని వారు సూచించారు. వివరాలకు సెల్: 7799665544, 7032660614, 9391025959.





## పేట మున్సిపాలిటీలో ఇద్దరు మహిళలు అదృశ్యం

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**సిద్దిపేట్ టైమ్స్ రామయంపేట జూలై 9**

ఇద్దరు మహిళలు అదృశ్యం అయినా ఘటన రామాయంపేట పట్టణంలో చోటు చేసుకుంది పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు రామాయంపేట మండలం రెడ్డి కాలనీకి చెందిన అక్కల హనుమాన్ తండ్రి భిక్షపతి (35)మంగళవారం రోజున రాత్రి, 10:00 గంటలకు తన ఇంట్లో అందరూ భోజనం చేసుకొని నిద్రపోయి బుధవారం తెల్లవారుజామున నిద్ర లేచి చూసేసరికి తన భార్య అక్కల అరుణ కనిపించడం లేదని అలాగే తన తమ్ముడు బాలకృష్ణ అతని భార్య అక్కల మౌనిక (26)తో చిన్నచిన్న గొడవలు పడి వెళ్లిపోయారని వారి ఇద్దరి ఫోన్లు ఇంట్లోనే ఉండడంతో వారి గురించి చుట్టుప్రక్కల ఉన్నవారి ఇండ్లలో బంధువుల వద్ద కూడా ఎంత వెతికిన వారి ఆచూకీ లభించకపోవడంతో బాధితుడు హనుమాన్ రామాయంపేట పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని రామాయంపేట పట్టణ ఎస్ఐ బాలరాజు మీడియా సమావేశంలో తెలిపారు.



## కాట్రియాలలో ఇందిర మహిళా శక్తి సంబరాలు

**సిద్దిపేట టైమ్స్ రామాయంపేట జూలై 9**

రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో బుధవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. సర్ఫ్ ఏర్పడి 25 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంలో పంచాయతీ కార్యాలయం వద్ద మహిళా సంఘాల నాయకులు సంబరాలు నిర్వహించారు. శ్రీనిధి పథకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం బ్యాంకు నుండి రుణాలు అందజేస్తున్నారని, అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలని సిసి చెన్నమ్మ, వివో ఏ శ్యామల, సూచించారు. ఈ కార్యక్రమంలో వివో ఓబి మనుష, మహేశ్వరి, గ్రామ ఐక్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్ ఎస్సై సన్మానం

**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్**



జిల్లావ్యాప్తంగా ఎస్సైలు బదిలీల్లో భాగంగా దౌల్తాబాద్ ఎస్సైగా అరుణ్ కుమార్ బాధ్యతలను చేపట్టిన విషయం తెలిసిందే కాగా మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంబాగు సురేందర్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు బాయికాడి డేవిడ్ బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయనకు శాలువతో సన్మానించి అరుదైన బహుమతిని ప్రధానం చేయడం జరిగిందన్నారు.

## ఛలో బైక్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ

**సిద్దిపేట్ టైమ్స్ బెజ్జంకి**

బెజ్జంకి మండలకేంద్రంలోని స్థానిక చౌరస్తా వద్ద భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఛలో బైక్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ చేయటం జరిగింది.ఈ సందర్భంగా పాకాల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ బేగంపేట్ నుండి బెజ్జంకి మండల కేంద్రం వరకు డబుల్ రోడ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ తేదీ: 12 072025 శనివారం రోజున ఉదయం 09:00 గం. లకు బెజ్జంకి మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తా నుండి బేగంపేట మీదుగా గన్నేరువరం నుండి గుండ్లపల్లి స్టేజ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించటం జరుగుతుందని, ఈ భారీ బైక్ ర్యాలీ కి మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, యువకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి,తాజా మాజీ సర్పంచ్లు చింతల పల్లి సంజీవ రెడ్డి, అన్నాడి సత్యనారాయణ రెడ్డి,జెల్ల అయిలయ్య యాదవ్,నాయకులు చెలుకల తిరుపతి రెడ్డి, ముక్కిస తిరుపతి రెడ్డి, ముక్కిస రాజిరెడ్డి, నలువాల స్వామి, గుబీరే మల్లేశం, సోషల్ మీడియా ఇంచార్జి ఎల శేఖర్ బాబు,పట్టణ అధ్యక్షులు వంగల నరేష్,విద్యార్థి విభాగం నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలి

**- ప్రమాదాలనివారణ చర్యలు జాగ్రత్తల గురించి సమీక్షించ..**

**- సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి..**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట ప్రతినిధి; జూలై 09**





రాజీవ్ రహదారి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుద్దెడ విలేజ్ టర్నింగ్, ఫేమస్ దాబా బక్రీ చెప్యాల రోడ్డు, పొన్నాల జంక్షన్, మిలాన్ గార్డెన్, రంగదాంపల్లి చౌరస్తా లలో ప్రమాదాలు జరిగే ప్రదేశాలను బుధవారం సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, హెచ్ కె ఆర్ డీజీఎం విజయ్ భాస్కర్ లు సందర్శించారు. ఈ సందర్బంగ రోడ్డు ప్రమాదాలనివారణ చర్యల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సమీక్షించారు. మానవ తప్పిదం, అధిక వేగం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, సిద్దిపేట ఏసీపీ రవిందర్ రెడ్డి లు అన్నారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. పోటీపడి వాహనాలు నడపవద్దని.. పోటీ అనేది చదువులో ఉద్యోగ నిర్వహణలో ఉండాలి తప్ప వాహనాలు నడపడంలో ఉండవద్దు అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో కలసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎక్కువ రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం అవగాహన రాహిత్యంతో వాహనాలు నడపడం వల్ల తరచుగా యాక్సిడెంట్ జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపినారు. హెచ్ కె ఆర్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ అధికారుల సమన్వయంతో ధర్మో ప్లాస్టిక్ పెయింట్స్, హజ్జాడ్ మార్కర్, రేడియం స్టెడ్స్, బ్రింగ్ లెటర్స్, సైనింగ్ బోర్డ్స్,వేగ నియంత్రణ బోర్డు త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మరియు ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలకు రోడ్లు గుంతలు పడి నాయని వాటిని పూడ్చడం జరుగుతుందన్నారు. మెయిన్ రోడ్ కు వచ్చే అప్రోచ్ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామన్నారు. రాజీవ్ రహదారిపై ఇతర రోడ్లలో కార్నర్స్ వద్ద చెట్ల కొమ్మలు ఏపుగా పెరగడం వలన దగ్గరికి వచ్చే వరకు వాహనాలు వచ్చేవి కనబడుట లేదు అందువలన పెరిగిన కొమ్మలను తీసివేయడం మొదలైన పనులు చేపడతామని తెలిపారు. స్పీడ్ లేజర్ గన్ ద్వారా వేగ నియంత్రణ చర్యలు చేపడతామని తరచుగా వాహనాలు తనిఖీ చేయు మద్యం సేవించిన వారికి అతి వేగంగా వాహనాలు నడిపిన వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపినారు. వేగ నియంత్రణ గురించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనను పాటించి వాహనాలు నడిపించో రోడ్డు ప్రమాదాల నివారించవచ్చని సూచించారు. రాజీవ్ రహదారి మరియు ఇతర స్టేట్ హైవేలపై రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని డిపార్ట్మెంట్ల సమన్వయంతో పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



## ఘనంగా ఏబీవీపీ 77వ జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట/ సిద్దిపేట టౌన్ జూలై 09**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో 77వ జాతీయ విద్యార్థి దినోత్సవం మరియు ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక వీర సావర్కర్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి. రాష్ట్ర SFD కన్వీనర్ సుర్వి మణికంత గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే విద్యార్థుల కోసం జాతీయవాదం కోసం పనిచేస్తున్న ఏకైక అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ అని,దేశంలో జాతీయ భావాలు విద్యార్థుల్లో నింపాలని మరియు అలాగే కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశంలో ఉన్న విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ విద్యార్థుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న సంస్థ ఏబీవీపీ అని అన్నారు. జులై 9 1949 ఢిల్లీ యూనివర్సిటీలో నలుగురు విద్యార్థులు మరియు ప్రొఫెసర్ తో ప్రారంభమైన విద్యార్థి సంఘం ఈరోజుతో 56 లక్షల మెంబర్షిప్ తో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా కొనసాగుతుంది. జాతీయ జెండా కోసం ఈ దేశం కోసం ఎంతో మంది ఏబీవీపీ కార్యకర్తలు ప్రాణ త్యాగాలకు వెనకాడకుండా దేశం కోసం ధర్మం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని వారు అన్నారు.



జాతీయస్థాయి నుండి గ్రామీణ స్థాయి వరకు ఎక్కడ ఏ సమస్య ఉన్న అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ ముందు వరుసలో ఉండి పోరాడుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా నా రక్తం నా తెలంగాణ అనే పేరుతో 20వేల యూనిట్ల రక్తదానం చేసి ఉద్యమానికి ఊపిరి పోసిందని మరియు అలాగే తెలంగాణ రణభేరి పేరు మీద విద్యార్థులందర్నీ తెలంగాణ రాష్ట్రం కోసం ఏకం చేసిందని అన్నారు. వివేకానందుని మాట ఏబీవీపీ బాట మన ఉద్దేశంతో విద్యార్థులని సత్ప్రవర్తన దేశభక్తి వైపు మలుపుతున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అనిఅన్నారు. విద్యార్థులందరికీ వారు 77వ జాతీయ విద్యార్థి దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే స్వామి వివేకానంద అంబేద్కర్ భగత్ సింగ్ కలలుగన్న ఆశయాల కోసం ఏబీవీపీ పని చేస్తుంది అన్నారు. ఈ దేశం కోసం జాతీయత కోసం పోరాడిన భరతమాత బిడ్డలని ఏబీవీపీ ఎప్పుడు స్మరించుకొని వారి స్ఫూర్తితో విద్యార్థుల్లో దేశభక్తి జాతీయభావన నింపడానికి ఏబీవీపీ ఎల్లప్పుడు పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ వివేక్, అగ్రివిసన్ కన్వీనర్ మానస, నగర కార్యదర్శి పరశురాం, జోనల్ ఇన్చార్జులు భాను, అనిష్ నగర ఉపాధ్యక్షులు వసంత్ లోకేష్, సంయుక్త కార్యదర్శులు ధర్మతేజ, వివేక్, శ్రీనివాస్. కార్యవర్గ సభ్యులు రోహిత్, ఉదయ్, భాను మధు, చరణ్, తేజ, మనిచరణ్ పూర్వ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

**-మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్**

**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారమే నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాయపోల్ మండలం రామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపీడీవో బాలయ్యతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన ఉచిత మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని అలాగే ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోటి పుస్తకాలు, ఏకరుప్ప దుస్తులను అందివ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు నమ్మకం కలగాలంటే మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో పకడ్బందీగా ప్రభుత్వం అందించే సౌకర్యాలు అమలయ్యే విధంగా చూస్తుందన్నారు. దానిలో భాగంగానే పాఠశాలలను తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. రామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను మధ్యాహ్న భోజనం నాణ్యతను అడిగి తెలుసుకోగా మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని సాంబార్, వారానికి మూడుసార్లు గుడ్డుతో మాత్రమే భోజనం అందిస్తున్నారని విద్యార్థులు తెలిపారు. దీంతో ఖచ్చితంగా మెనూ ప్రకారమే మధ్యాహ్న భోజనం విద్యార్థులకు పెట్టాలని నిర్వాహకులకు తెలపడం జరిగిందన్నారు. భోజనం నాణ్యతలో రాజీ పడొద్దని హెచ్చరించారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ కు నివేదిక రూపంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజమహేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## కొత్త ఎస్సైకి సన్మానం.. బదిలీపై వెళ్లిన ఎస్సై కి వీడ్కోలు

**- మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి**

**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్**

రాయపోల్ మండల ఎస్సైగా గత రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న విక్కుర్తి రఘుపతికి బుధవారం రాయపోల్ పోలీస్ స్టేషన్ లో మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి, తిమ్మక్ పల్లి స్వామి గౌడ్,సతీష్ గౌడ్,స్వామి గౌడ్ లు ఎస్సై రఘుపతికి వీడ్కోలు పలుకుతూ ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపోల్ ఎస్సైగా విధులు నిర్వహించి ప్రజల ప్రశంసలు పొందిన ఎస్సై రఘుపతి రాయపోల్నుం చి బదిలీపై వెళ్లడం ఎంతో బాధాకరంగా ఉందన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఎస్సై రఘుపతి మాట్లాడుతూ తాను ఎస్ఐగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మండల ప్రజలు అందించిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. బదిలీలు సహజమని ఎక్కడికి వెళ్ళినా ప్రజల హృదయాలను గెలుచుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఎస్సైగా విధులు నిర్వహించిన తనకు అధికారులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు,మాజీ సర్పంచులు, మాజి ఎంపీటీసీలు, ఆయా గ్రామాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

**నూతన ఎస్సై మానసకు అభినందనలు...**

అలాగే రాయపోల్ శిక్షణ పూర్తి చేసుకొని నూతన ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టిన మానసకు ఘనంగా సన్మానం చేసి స్వాగతం పలుకుతూ అభినందనలు తెలియజేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి,తిమ్మక్ పల్లి స్వామి గౌడ్,సతీష్ గౌడ్,స్వామి గౌడ్ లు తెలిపారు.

## ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- గోడ పత్రిక ఆవిష్కరణ**

**సిద్దిపేట్ టైమ్స్ రామయంపేట జూలై 9**




తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆర్టిజన్ కార్మికుల డివిజన్ కన్వీనర్ మైలారం భూమయ్య డిమాండ్ చేశారు. రామయంపేట మండలం కాట్రియాల విద్యుత్ సబ్స్టేషన్ వద్ద ఈనెల 14న నిర్వహించనున్న నిరవధిక సమ్మె గోడపత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



## పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధను కలిసిన అడిషనల్ పీపీ సిహెచ్ కనకయ్య

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట జూలై 09**

అడిషనల్ అసిస్టెంట్ సెషన్ కోర్టు (అడిషనల్ పీపీగా) నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ కనకయ్య పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపిఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. బుధవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నూతనంగా అడిషనల్ పీపీగా బాధ్యతలు చేపట్టినందుకు కనకయ్యను అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. కేసులలో నేరస్తులకు శిక్షలు పడే విధంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కీలకపాత్ర వహించాలని సూచించారు. కోర్టు కానిస్టేబుళ్లు మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సమన్వయంతో విధులు నిర్వహించి కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు. నేరస్తులకు శిక్షలు పడ్డప్పుడే నేరాలు తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ కోర్టు (పిపి) పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే. జీవన్ రెడ్డి, ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్ కోర్టు అడిషనల్ పిపి వి. నర్సింలు పాల్గొన్నారు.



## ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి

**సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. రాజేష్..**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట జూలై 09**

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్.. సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా కె. రాజేష్, పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం బుధవారం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ ని కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. తరచుగా గ్రామాలను సందర్శించాలని తెలిపారు. విపిఓ వ్యవస్థను మరింత మెరుగుపరిచి వారంలో మూడు నాలుగు సార్లు గ్రామాలకు వెళ్ళేటట్లు షెడ్యూల్ తయారు చేసుకోవాలని సూచించారు.

## సినిమా చూస్తూ దర్శకుడు మృతి

**సిద్దిపేట టైమ్స్ శివంపేట్**



శివంపేట మండలంలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన సంద్రు నాగేష్ (రాంబాబు ) వయసు 45 గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. 30 సంవత్సరాల క్రితం నుండి సినీ ఫీల్డ్ హైదరాబాద్ లో కొనసాగుతున్నారు.రాంబాబు దర్శకుడిగా ఈమధ్య ఆమని ప్రధాన పాత్రలో నటిస్తూ రెడీ అయిన 'బ్రాహ్మండ' సినిమా విడుదల కానుంది. దాంతో మంగళవారం రాత్రి ప్రివ్యూ షో చూస్తూ గుండెపోటుతో కన్నుమూశారు. అతనిని తన సొంత గ్రామమైన అల్లిపూర్ లో బుధవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు చేశారు.